


www.tharanam.net

# తరణం

THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**

**శనివారం** జూలై 20, 2024

శ్రీ క్రోధి నామ సంవత్సరందక్షిణాయణం – గ్రీష్మ బుతువుఆషాఢ మాసం – శుక్ల పక్షం
తిథి:చతుర్దశి సా5.20 వరకు వారం:శనివారం(స్థిరవాసరే)
నక్షత్రం:పూర్వాషాఢ రా2.25 వరకు యోగం:వైధృతి రా1.25 వరకుకరణం:గరజి ఉ5.40 వరకు తదుపరి వణిజ సా5.20 వరకుఅ తదుపరి విష్ఠి తె4.46 వరకు
వర్జ్యం:మ12.04 – 1.40దుర్ముహూర్తము:ఉ5.37 – 7.21అమృతకాలం:రా9.38 – 11.13
రాహుకాలం:ఉ9.00 – 10.30
యమగండ/కేతుకాలం:మ1.30 – 3.00
సర్వేజనా సుఖినో భవంతు –శుభమస్తు
వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 273 వైఎస్ఆర్/కడప శనివారం 20 జూలై 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 273 YSR/KADAPA Saturday, 20 July 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# కన్వర్ యాత్ర రూట్‌లో హొటళ్లకు నేమ్‌బోర్డులు ఉండాల్సిందే:

## యోగి

లఖ్‌నవూ: జులై 19 (తరణం బ్యూరో)కన్వర్ యాత్ర మార్గంలో హొటళ్ల యజమానుల పేర్లు ప్రదర్శించాల్సిందేనని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ స్పష్టం చేశారు.యాత్రికుల విశ్వాసాలను గౌరవించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామని సీఎంఓ వెల్లడించింది. ఇదే విషయమై ముజఫర్‌నగర్ పోలీసులు ఇటీవల ఇచ్చిన ఆదేశాలు రాజకీయ వివాదానికి దారితీశాయి. అయినా సరే యూపీ ప్రభుత్వం వెనక్కి తగ్గకపోవడం గమనార్హం. కన్వర్ యాత్రకు వెళ్తున్నవారు ఫక్తు శాకాహారం ఎక్కడ లభ్యమవుతుందో తెలుసుకునేందుకే ఈ నిబంధన విధించినట్లు పోలీసులు చెబుతుంటే విపక్షం మాత్రం దీనిని తీవ్రంగా తప్పుపడుతోంది. భారత సంస్కృతిపై ఇదొక దాడి అని కాంగ్రెస్ విరుచుకుపడింది. ఈ ఉత్తర్వు పూర్తి వివక్షపూరితమని ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ విమర్శించారు. యూపీలో ముస్లింలను ద్వితీయ శ్రేణి పౌరులుగా చేయడమే దీని ఉద్దేశమని ఆరోపించారు. సామాజిక నేరంలాంటి ఈ ఉత్తర్వుపై కోర్టులు సుమోటోగా తీసుకొని విచారణ జరపాలని సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ డిమాండ్ చేశారు. భాజపా, వీహెచ్‌పీ మాత్రం యూపీ ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థిస్తున్నాయి. ఉపవాస దీక్షలో ఉండేవారు కేవలం శాకాహారం ఎక్కడ దొరుకుతుందో తెలుసుకునేందుకు ఇది ఉపకరిస్తుందని వెల్లడించాయి. యజమానులు, కార్మికుల పేర్లు, ఫోన్ నంబర్లను ఆహారశాలలపై ప్రదర్శించినంత మాత్రాన లౌకికవాదానికి ఎలాంటి భంగం కలగదని వ్యాఖ్యానించాయి.ఈ విషయంలో యూపీ ప్రభుత్వం బాటలోనే ఉత్తరాఖండ్ ప్రభుత్వం నడుస్తోంది. ఈ మేరకు



హరిద్వార్ సీనియర్ సూపరింటెండ్ ఆఫ్ పోలీస్ ప్రమోద్ సింగ్ దోబల్ మాట్లాడుతూ.. "ఈ యాత్ర మార్గాల్లో హొటళ్లు, దాబాలు, తోపుడు బండ్లపై విక్రయాలు జరిపేవారు వాటిపై యజమానులు పేర్లను ప్రదర్శించాలి. క్యూఆర్‌కోడ్, ఫోన్ నంబర్‌ను కూడా జతచేయాలి. ఈ ఆదేశాలు పాటించని వారిపై కఠిన చర్యలు ఉంటాయి. ఈ యాత్ర మార్గంలో వారి స్టాల్స్‌ను తొలగిస్తాం" అని హెచ్చరించారు. జులై 22 నుంచి ఈ యాత్ర ప్రారంభం కానుంది. ఈ యాత్రలో భాగంగా ఏటా శ్రావణ మాసంలో పక్షం రోజుల పాటు శివ భక్తులు గంగా నదీజలాలను సేకరిస్తుంటారు.

# రొట్టెల పండగకు రూ.5 కోట్ల నిధులు:

## సీఎం చంద్రబాబు



నెల్లూరు: జులై 19. (తరణం బ్యూరో)జిల్లాలోని బారాషహీద్ దర్గాలో మూడోరోజు రొట్టెల పండగ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు అక్కడికి వచ్చిన భక్తులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు.రొట్టెల పండగకు ఘనంగా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. వేడుకల నిర్వహణకు రూ.5 కోట్ల నిధులు విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజల్లో విశ్వాసాన్ని నింపేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని చంద్రబాబు తెలిపారు.

# వచ్చే మూడేళ్లలో ప్రభుత్వ పాఠశాలలను మరింత పటిష్ఠం చేయాలి:

## సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: జులై 19. (తరణం బ్యూరో)వచ్చే మూడేళ్లలో ప్రభుత్వ పాఠశాలలను మరింత పటిష్ఠం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లపై నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు.సెమీ రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. సొంత గ్రామాల్లోనే విద్యార్థులు చదువుకునేలా వీలు కల్పించాలని తెలిపారు. అంగన్‌వాడీ ప్లేస్కూళ్ల తరహాలో మూడో తరగతి వరకు విద్యాబోధనకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. అంగన్‌వాడీల్లో విద్యాబోధనకు అదనంగా మరో టీచర్‌ను నియమించాలని కోరారు. "నాలుగో తరగతి నుంచి సెమీ రెసిడెన్షియల్ స్కూల్ లో చదువుకునేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. సెమీ రెసిడెన్షియల్ స్కూళ్లకు ప్రభుత్వమే రవాణా సదుపాయం కల్పించాలి. విద్యావేత్తల అభిప్రాయాలు తీసుకున్నాక ఒకట్రెండు మండలాల్లో పైలట్ ప్రాజెక్టు చేపట్టాలి. ప్రభుత్వ, సీఎస్ఆర్ నిధులతో విద్యార్థులకు అన్ని వసతులు కల్పించాలి. విద్యార్థులకు మెరుగైన విద్యను



అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలి" అని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

# సీఎం రేవంత్ అమెరికా పర్యటన ఖరారు



హైదరాబాద్: జులై 19. (తరణం బ్యూరో)సీఎం రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటన ఖరారైంది. ఆగస్టు 3న రాత్రి రేవంత్ రెడ్డి బృందం అమెరికా బయల్దేరనుంది. ఈ పర్యటనలో భాగంగా పలు కంపెనీల సీఈవోలు, పారిశ్రామికవేత్తలను సీఎం కలవనున్నారు.వారితో చర్చించి రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురానున్నారు. డల్లాస్ తదితర రాష్ట్రాల్లో ఈ పర్యటన సాగనుంది. ఆగస్టు 11న రేవంత్‌రెడ్డి అమెరికా నుంచి తిరిగి రానున్నారు.

# అధ్యక్ష రేసు నుంచి బైడెన్ వైదొలగడం ఖాయమేనా వారాంతంలో కీలక ప్రకటన

వాషింగ్టన్: జులై 19. (తరణం బ్యూరో)అమెరికా అధ్యక్ష రేసు నుంచి అధ్యక్షుడు జో బైడెన్ వైదొలగాలని సొంత పార్టీ నేతల నుంచే డిమాండ్లు పెరుగుతున్నాయి. మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా సైతం ఆయన అభ్యర్థిత్వంపై ఆందోళన వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే.ఈ నేపథ్యంలోనే అధ్యక్ష రేసులో కొనసాగడంపై బైడెన్ ఆత్మ శోధన చేసుకుంటున్నట్లు సమాచారం. ఈ వారాంతంలోపే దీనిపై ఆయన కీలక ప్రకటన చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు అమెరికా మీడియాలో కథనాలు వస్తున్నాయి."నవంబరులో జరిగే ఎన్నికల్లో తాను గెలిచే అవకాశాలు లేవనే వాస్తవాన్ని బైడెన్ అంగీకరించడం మొదలుపెట్టారు. ఈ విషయాన్ని అధ్యక్షుడి సన్నిహితులు వెల్లడించారు. సొంత పార్టీ నుంచి డిమాండ్లు వస్తున్న వేళ ఆయన రేసు నుంచి వైదొలిగే అవకాశాలున్నట్లు వారు చెప్పారు" అని న్యూయార్క్ టైమ్స్ కథనం పేర్కొంది. పోటీ నుంచి వెనక్కి తగ్గే అంశంపై బైడెన్ తీవ్రంగా ఆలోచిస్తున్నారని, ఆత్మ పరిశీలన చేసుకుంటున్నారని డెమోక్రాటిక్ పార్టీ వర్గాలను ఉటంకిస్తూ మరో పత్రిక వెల్లడించింది.బైడెన్‌కు స్వల్ప శ్వాసకోశ సమస్యలు.. హెల్త్ బులెటిన్ విడుదలఇటీవల కొవిడ్ బారిన పడిన బైడెన్ ప్రస్తుతం డెలావర్‌లోని తన ఇంట్లో క్వారెంటైన్‌లో ఉన్నారు. తాను తీవ్ర అనారోగ్యానికి గురైతే అధ్యక్ష రేసు నుంచి వైదొలగడంపై ఆలోచిస్తానని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే కొవిడ్ నుంచి కోలుకున్న తర్వాత ఈ వారాంతంలో దీనిపై అధికారిక ప్రకటన చేసే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ఆయన స్థానంలో ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌ను



డెమోక్రాట్ల అధ్యక్ష అభ్యర్థిగా ప్రకటించనున్నట్లు సమాచారం. ఇప్పటికే ఆమె పోటీ కోసం సన్నద్ధమవుతున్నట్లు మీడియాలో వార్తలు వస్తున్నాయి. తన రన్నింగ్ మేట్ ఎవరనే దానిపై ఆమె విస్తృత చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది.అధ్యక్ష ఎన్నికల్లో 81 ఏళ్ల బైడెన్‌కు విజయావకాశాలు తగ్గిపోయాయని, పోటీపై ఆయన పునరాలోచించుకోవాలని మాజీ అధ్యక్షుడు ఒబామా తన మిత్రుల వద్ద ప్రైవేటుగా వ్యక్తపరిచారట. ఇక, పార్టీ సీనియర్ నాయకురాలు నాన్సీ పెలోసీ నేరుగా బైడెన్‌కే ఫోన్ చేసి.. రేసు నుంచి వైదొలగాలని కోరినట్లు కథనాలు వెలువడుతున్నాయి. అధ్యక్షుడి వయసు, ఆయన ఆరోగ్య సమస్యలు, ఇతరత్రా కారణాలతో సొంత పార్టీలోనే ఆయనపై వ్యతిరేకత ఏర్పడినట్లు సమాచారం.

# ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడండి:

## సీఎం చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్



అమరావతి: జులై 19. (తరణం బ్యూరో)ఏపీలో భారీ వర్షాలు, వరదలపై సీఎం చంద్రబాబు ఉండవల్లిలోని నివాసంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 8 జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఉన్నతాధికారులు ఇందులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు జిల్లాల్లో పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలని ఆదేశించారు. చెరువులు, వాగుల్లో ప్రవాహాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. గతంలో జరిగిన ఇసుక, మట్టి అక్రమ తవ్వకాలతో గోదావరి కట్టలు బలహీనపడ్డాయని..వాటిపై దృష్టి పెట్టాలని తెలిపారు. ఇరిగేషన్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. విపత్తులు వచ్చినప్పుడే సమర్థత బయటపడుతుందని చెప్పారు. అధికారులు పూర్తి అప్రమత్తంగా, డైనమిక్‌గా పని చేయాలని చంద్రబాబు సూచించారు.

# రొట్టెల పండుగ వీడియో వర్చువల్‌ను పరిశీలించిన మంత్రులు నారాయణ, ఆనం



నెల్లూరు జూలై 19(తరణం బ్యూరో )నెల్లూరు బారాషహీద్ దర్గాలో రొట్టెల పండుగ మూడో రోజు దిగ్విజయంగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా... రొట్టెల పండుగ ఏర్పాట్లను...రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వీడియో వర్చువల్ ద్వారా వీక్షించి...అనంతరం భక్తులతో లైవ్‌లో మాట్లాడనున్నారు. ఈ నేపథ్యంలో...బారాషహీద్ దర్గాలో ఏర్పాటు చేసిన వీడియో వర్చువల్ ఏర్పాట్లను... రాష్ట్ర మంత్రులు డాక్టర్ పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి, టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్,రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి.. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు రెడ్డి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమాన్ని వీక్షించడానికి దర్గా వద్ద స్నానాల ఘాట్ల్ వద్ద ,ప్రార్థనా మందిరాలవద్ద, సుమారు 10 ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేశామని మంత్రులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్‌లు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ ఫెస్టివల్ గా రొట్టెల పండుగ

**బారాషహీద్ దర్గా అభివృద్ధికి రూ. 5 కోట్లు మంజూరు**
**ప్రకటించిన సీఎం చంద్రబాబునాయుడు**
**అమరావతి నుంచి వర్చువల్ గా రొట్టెల**
**పండుగను వీక్షించిన సీఎం**
**భక్తులతో మాట్లాడిన సీఎం**
**పాల్గొన్న రాష్ట్ర మంత్రులు నారాయణ, ఆనం,**
**ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే కోటంరెడ్డి, వేమిరెడ్డి**



నెల్లూరు జూలై 19(తరణం బ్యూరో )భవిష్యత్తులో ఇంటర్నేషనల్ ఫెస్టివల్ గా రొట్టెల పండుగను నిర్వహించేందుకు అన్ని విధాలా కృషి చేస్తామని...రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. నెల్లూరు బారా షహీద్ దర్గాలో... రొట్టెల పండుగ ఏర్పాట్లు....పండుగకు విచ్చేసిన భక్తులతో...సీఎం చంద్రబాబు అమరావతి నుంచి వర్చువల్‌గా మాట్లాడారు. రొట్టెల పండుగ ఘనచరిత్రను క్లుప్తంగా వివరించి, రొట్టెల పండగ గొప్పతనంపై భక్తులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ముందుగా...పలు విషయాలను మంత్రి నారాయణ సీఎంకి తెలియజేశారు. ఈ సందర్భంగా... దర్గా అభివృద్ధికి రూ. 5 కోట్లను మంజూరు చేస్తున్నట్లు చంద్రబాబు ప్రకటించారు. అదే విధంగా భవిష్యత్తులో ఇంటర్నేషనల్ ఫెస్టివల్ గా రొట్టెల పండుగను నిర్వహించేందుకు అన్ని విధాలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మీడియాతో మాట్లాడుతూ..రొట్టెల పండుగ కారణంగా నిజమైన పండుగ కనిపిసిస్తుందని సంతోషం వ్యక్తం చేశారు. ఎంతో మంది పెద్దలు బారాషహిద్ దర్గా కోసం కృషి చేశారన్నారు. మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి దర్గా పండుగను ఘనంగా నిర్వహించారని ప్రశంసించారు. రాష్ట్రం ఆర్థికంగా నష్టాల్లో ఉన్నా ముఖ్యమంత్రి రొట్టెల పండుగకు సహకరించడం గొప్ప విషయమన్నారు. వర్చువల్ గా పండుగను ముఖ్యమంత్రి పర్యవేక్షించారని తెలిపారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే రొట్టెల పండుగకు కృషి చేశారని గుర్తు చేశారు. తరువాత వచ్చిన ప్రభుత్వం రొట్టెల పండుగను విస్మరించిందని విమర్శించారు. చంద్రబాబు 20 కోట్లు మంజూరు చేస్తే... వైసీపీ ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదన్నారు. అలాగే ప్రార్థన మందిరం నిర్మాణంకు 5 కోట్లు నిధులను వెంటనే చంద్రబాబు విడుదల చేశారన్నారు. భవిష్యత్‌లో రొట్టెల పండుగకు అంతర్జాతీయ గుర్తింపుగా మారుస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డి , ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , స్థానిక శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి , కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి , కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్, జేసీ సేదు మాధవన్ తదితరులు పాల్గొన్నారు.

# సైదాపురంలో విక్రయ కేంద్రం ఏర్పాట్లు..

**పేదలకు నిత్యవసర వస్తువులు సరసమైనా ధరలు...**
**డిప్యూటీ తాసిల్దార్ అనురాధ**



నెల్లూరు జూలై 19(తరణం బ్యూరో )పెరిగిన నిత్యావసర ధరలతో ప్రజలు ఇబ్బందులు పడుతుండడంతో రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. సరసమైన ధరలకు బియ్యం, కందిపప్పును సీఎం చంద్రబాబు పేదలకు అందేలా ఏర్పాట్లు చేశారు.ఈ క్రమంలో భాగంగా సైదాపురంలోని బస్టాండు ప్రాంతంలో ఉన్న సచివాలయం ఎదురుగా ఉన్న దుకాణంలో కందిపప్పు, బియ్యం పొందాలని ఉప తహసిల్దార్ అనూరాధ కోరారు.సైదాపురంలోని బస్టాండు ప్రాంతంలో ఉన్న సచివాలయం ఎదురుగా ఉన్న దుకాణంలో రెవెన్యూ అధికారులు విక్రయ కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కేంద్రం ద్వారా కిలో బియ్యం 49,48 రూపాయలు,కందిపప్పు కిలో 160 రూపాయల వంతున ప్రజలకు అందనున్నాయి.దీంతో ఉప తహసిల్దార్ అనూరాధ, వి.ఆర్వో హజరత్ తదితరుల చేతుల మీదుగా బియ్యం, కందిపప్పును పేదలకు అందజేశారు. ఈ సందర్భంగా ఉప తహసిల్దార్ అనూరాధ మాట్లాడుతూ.. మార్కెట్లో కిలో బియ్యం 56,53 రూపాయల వంతున లభిస్తోందన్నారు. అలాగే కందిపప్పు 181 రూపాయలు వరకు ఉందని తెలిపారు. ఇది గుర్తించిన ప్రభుత్వం పేదలకు నిత్యావసర వస్తువులు సరసమైన ధరలకు అందించాలనే ధృక్పదంతో సీఎం చంద్రబాబు తక్కువ ధరలకు వస్తువులు అందజేసే ఏర్పాట్లు చేశారని, ప్రజలు ఈ దుకాణంలో వాటిని పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుప్రజ, జూనియర్ అసిస్టెంట్ భార్గవి, దుకాణ యజమాని సురేంద్ర రావు, డీలర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రంలో బిజెపి మతతత్వ రాజకీయాల పట్టు సడలింది

**-వైసిపి పై వ్యతిరేకత 2024 ఎన్నికలు అద్దం పట్టాయి.**
**-అవకాశవాద తప్పుడు ధోరణుల వైపు**
**యువత వెళ్లకుండా చూడాలి.**
**-పాలకుల మాటలకు, చేతలకు పొంతన**
**ఉండటం లేదు.**
**-యువజన సమాఖ్య మాజీ**
**జిల్లాఅధ్యక్షులు జి.చంద్రశేఖర్.**







కడప, చిన్న చౌక్, జులై-19-(తరణం విలేఖరి)-జులై 19వ తేదీ ఉదయం 10 గంటలకు బద్వేల్ స్థానిక మార్కెట్ యార్డ్ వెనుకనున్న సుందరయ్య భవనంనందు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) కడపజిల్లా కార్యకర్తల "జిల్లా వర్క్ షాప్" డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం.చిన్ని అధ్యక్షతన జరిగింది. కడపజిల్లా యువజన సమాఖ్య మాజీఅధ్యక్షులు జి.చంద్రశేఖర్ వర్క్ షాపును ప్రారంభించి మాట్లాడుతూ... నేడు దేశంలో 2024 ఎన్నికల్లో మూడవదఫా కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి మతతత్వ రాజకీయాలకు పట్టు సడలిందని, మిత్రపక్షాలైన బాబు, నితీష్ ల పైన ఆధారపడి బి జె పి అధికారంలోకి వచ్చిందని, బిజెపి సొంతబలం 2019 పార్లమెంటులో సంఖ్యాబలం 303 ఉంటే, 2024 నాటికి 240కి పడిపోయిందని, బిజెపి సిట్టింగ్ సీట్లలో 63చోట్ల ఓడిందని, ప్రజలు దేశంలో బలమైన ప్రతిపక్షాలకు అవకాశం కల్పించారన్నారు. బిజెపి, మోడీల పొలిటికల్ గ్రాఫ్ క్రమంగాతగ్గి బలహీనపడుతోందని అనడానికి అయోధ్యలో బిజెపి ఓడిపోవడం, వారణాసిలో బిజెపి మెజార్టీ తగ్గడం రుజువు అన్నారు. 2024 ఎన్నికలు ప్రజలతీర్పు పాలకులకు కనువిప్పు కావాలన్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం 154 నుండి కేవలం 11సీట్లకు ప్రజలు పరిమితం చేయటంపై ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. కక్షసాధింపు రాజకీయాలు, బాబాయి హత్య , చంద్రబాబు అరెస్టు, ల్యాండ్ టైటిల్ యాక్టు, రాజధాని, ప్రభుత్వ అసైన్డ్ భూములు వైసీపీ పెద్దల ఆక్రమణ, మాటలకు, చేతలకు పొంతన లేకుండా పరిపాల సాగించడంవల్లనే వైసీపీ ఘోర పరాజయం పొందిందన్నారు. నేడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్.టి.ఎ) స్కాం దేశంలోని నీటు, జేఈఈ, మెయిన్స్ రాసే విద్యార్థులు జీవితాలను ప్రశ్నార్థకం చేశాయి అన్నారు. రాష్ట్రంలో సచివాలయ వాలంటీర్స్ ను వై సి పి వాళు ) బలవంతంగా రాజనామాలు చేయించారని వారిని తిరిగి విధులలోకి తీసుకోవాలన్నారు. డిఎస్సి నోటిఫికేషన్ రాష్ట్రంలో ఖాళీగాఉన్న 25వేల ప్రభుత్వ ఉపాధ్యాయ ఖాళీలు భర్తీచేసే విధంగా ఉండాలన్నారు. టెట్ కు చదువుకోవడానికి సమయం ఉండాలన్నారు. ఎ పి పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ 2 మెయిన్స్ పరీక్షలకు ప్రిపరేషన్ కు సమయం ఉండాలన్నారు. రూరల్ ఎంప్లాయిమెంట్ ప్రోగ్రాం ప్రభుత్వాలకి లేవన్నారు. అవకాశవాద తప్పుడు పెడధోరనుల వైపు వెళ్ళకుండా భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) జిల్లా అధ్యక్షులు మాదన విజయ్ కుమార్ , డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.చిన్ని, వి.శివకుమార్, జిల్లా ఉపాధ్యక్షులు నరసింహులు, డేవిడ్, జిల్లా సహాయ కార్యదర్శిలు తులసి, అంజిలు, జిల్లా కమిటీ సభ్యులు విజయ, విశ్వనాథ్, మహేష్ లు, మహిళా కన్వీనర్ గురుదేవి, లక్ష్మీదేవిలు మరియు జిల్లాలోని వివిధ ప్రాంతాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ బాలా త్రిపురసుందరిదేవి అమ్మవారికి శాకాంబరి అలంకరణ



నెల్లూరు జూలై 19(తరణం బ్యూరో )సైదాపురంలో కొలువై ఉన్న శ్రీ బాలాత్రిపుర సుందరీదేవి అమ్మవారి ఆలయంలో శుక్రవారం అమ్మవారిని విశేషంగా అలంకరించి రాహుకాల పూజలు ఘనంగా నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమాల్లో మహిళలు విరివిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది.ఉభయ దాతలుగా శిరీషా నాయుడు, భాగ్యమ్మ, రమణయ్య వ్యవహరించారు.

# మదనపల్లి ప్రభుత్వ మెడికల్ కళాశాల పనుల పురోగతిపై క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎమ్మెల్యే షాజహాన్ భాష.

**పనుల నాణ్యత పై క్వాలిటీ కంట్రోల్**
**టీం పరిశీలించాలని అదేశం.**
**అధికారులు పనుల నాణ్యత పై స్పష్టత**
**ఇచ్చేవరకు పనులు అపాలి.**



మదనపల్లి జులై 19, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి రూరల్ మండలం పోతబోలు గ్రామ పంచాయతీ శానిటోరియం వద్ద నిర్మాణం లో వున్న ప్రభుత్వ మెడికల్ కళాశాల పనుల నాణ్యత, పురోగతి పై మదనపల్లి శాసన సభ్యులు యం షాజహాన్ బాషా క్షేత్రస్థాయిలో పర్యటించి పనులను పరిశీలించారు. శుక్రవారం మెడికల్ కళాశాల భవన నిర్మాణ పనుల్లో జరుగుతున్న పనుల పురోగతిని అధికారులతో సమీక్షించారు. అలాగే కళాశాల ఏ పద్ధతిలో నిర్మిస్తున్నారని ఆరా తీశారు. నిర్మాణ పనుల్లో జరిగిన కట్టడాలు సరైన నాణ్యత ప్రమాణాలు పాటించ లేదని, పిల్లర్లు ఆకారం సరిగ్గా లేదని, ఇటుకలు, ఇసుకలో నాణ్యత లేదని వెంటనే ఎవరైతే వాటిని సరఫరా చేశారో వారి పైన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం జరుగుతున్న పనులన్నింటిని నిలిపి వేయాల్సిందిగా స్పష్టం చేశారు. ఇప్పటి వరకు జరిగిన పనులు నాణ్యతపై క్వాలిటీ కంట్రోల్ టీం వచ్చి పరిశీలించవలసిందిగా అధికారులకు సూచించారు. వారి నుండి నివేదిక వచ్చిన అనంతరం పనులు చేపట్టాలన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాల లో ఎంతో మంది విద్యను అభ్యసించడం తో పాటు, వేలాది మంది రోగులకు వైద్య సేవలు అందించే అవకాశాలు వుంటాయని కావున భవన నిర్మాణం లో పూర్తి స్థాయిలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో బాలు స్వామి, షంషీర్, సూదిళ్ల సుధాకర్, నిర్మాణ సిబ్బంది, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం శ్రమించే నాయకుడు ఎస్.రెడ్డీ సాహెబ్.

## పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నేతలు.




మదనపల్లి జులై 19, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించే నాయకుడు ఎస్.రెడ్డీ సాహెబ్ అని పలువురు పార్టీ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో పార్టీ కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా రెడ్డి సాహెబ్ జన్మదిన వేడుకలు జరుపు కొన్నారు. అలాగే కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టారు. తమ అభిమాన నాయకుడి కి పూల మాల, దుశ్యాలువ, పుష్ప గుచ్చాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ నాయకులు డాక్టర్ ఎస్ కె బాషా మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు కలిగిన నిగర్వి, సేవా దార్శినికుడు, కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం శ్రమించే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ అని కితాబు నిచ్చారు. అయన మరిన్నో పుట్టిన రోజు వేడుకలు జరుపు కోవాలని ఆకాంక్షించారు. నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ జీవం పోసుకుందంటే అది కేవలం రెడ్డి సాహెబ్ చొరవ వల్ల నేనన్నారు. ఇటీవల జరిగిన శాసన సభ ఎన్నికల్లో అయన కు అన్యాయం జరిగిన భవిష్యత్తులో నైనా అయన సేవలను గుర్తించి అధిష్టానం న్యాయం చేస్తుందనే విశ్వాసం వ్యక్తం చేశారు. సీనియర్ నాయకురాలు మీనా కుమారి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ని అధికారం లోకి తీసుకు రావడం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న రెడ్డీ సాహెబ్ సేవలు అభినంద నీయం అన్నారు. అయన కు ప్రత్యేకించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ అల్లా ఆశీస్సులతో అయన మరిన్ని ఉన్నత పదవులు అలంకరించి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధిగా రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం పార్టీలకు అతీతంగా అభిమానులు, నాయకులు, శ్రేయోభిలాషులు రెడ్డి సాహెబ్ కు పూలమాలలు వేసి దుశ్శాలువులతో సన్మానించి, పూల బోకేలు అందించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ తనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియ జేసిన అందరికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తు లోను ఇలాంటి సహకారం అందించాలని, ఇదే స్ఫూర్తి తో అందరం కలసి ముందుకు సాగుదామన్నారు. పార్టీ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం ఎప్పటికి మరచి పోలేనని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ ఎస్.కే.బాష, మహబూబ్ పీర్, మహమ్మద్ రఫీ, మీనా కుమారి, ఈశ్వరమ్మ, సయ్యద్, ముబారక్ ఖాన్, మహమ్మద్ అలీ, ఖాదర్ బాషా, శరత్ కుమార్ రెడ్డి, నాగరాజ, రవి, సమీర్, వెంకటరమణ, విజయ్ కుమార్, సోను, సుహెల్ లు పాల్గొన్నారు.

# విద్యార్థులకుఉచిత నోటు పుస్తకాలు పంపిణీ.




కడప జూలై 19 (తరణం విలేఖరి)కడప పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల(బాలురు) నందు ప్రభుత్వం సప్లై చేసిన ఉచిత నోట్ బుక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి రెడ్డి విచ్చేసి ప్రభుత్వ కార్యకలాపాలను ప్రభుత్వము చేపట్టే విద్య అభివృద్ధి కార్యక్రమాలను గురించి వివరించారు ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు ఎస్.రవి , జిల్లా వృత్తి విద్య అధికారి బి.వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నూర్జహాన్ ఇన్చార్జి ప్రిన్సిపల్, హబీబుల్లా ,అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ అధ్యాపకుల సంఘం జిల్లా కార్యదర్శి చెప్పలి రాజారావు, చరిత్ర అధ్యాపకులు శ్రీరామ్ రెడ్డి, మరియు వెంకట్రామిరెడ్డి, సుధాకర్ రెడ్డి, తెలుగు అధ్యాపకులు, చంద్రమౌళి, యోగేశ్వర్ రెడ్డి, దక్షిణామూర్తి, అమృతరాజు, పద్మావతి, రోజమ్మ, సుజాత, హరికృష్ణ,ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ నాగేంద్ర కుమార్ రెడ్డి,అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని సభను విజయవంతం చేశారు.

# తండ్రిని హత్య చేసిన కుమారుడిని శిక్షించాలి.

## సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోషియేషన్ అధ్యక్షులు ఎన్. ముని గోపాల కృష్ణ.



మదనపల్లి జులై 19, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :తండ్రిని హత్య చేసిన కుమారుడిని కఠినంగా శిక్షించాలని సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోషియేషన్ మదనపల్లి అధ్యక్షులు మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్. ముని గోపాల కృష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోషియేషన్ అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి 65 సంవత్సరాల వయో వృద్దుడైన చిన్న రెడ్డెప్పరెడ్డిని అతని పెద్ద కుమారుడు ఆస్తి పంచ లేదని కారణం గా రఘునాధ రెడ్డి కారు తో డీ కొట్టి హత్య చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ సంఘటన కు కారకుడైన రఘు నాధ రెడ్డిని కఠినంగా శిక్షించాలని అధ్యక్షులు ఎన్. మునిగోపాల కృష్ణ, కార్యదర్శి కరుణాకర్, కోశాధికారి ఉస్మాన్ సాహెబ్, గౌరవాధ్యక్షులు ముని రత్నమయ్య, ఉపాధ్యక్షులు జగన్ మోహన్, ఆర్గనైజర్ కృష్ణమూర్తి, సలహ దారులు ప్రొఫసర్ శ్రీనివాసులు, ప్రభాకర్ మూర్తి, కాంతమ్మ, ధనలక్ష్మీ తదితరులు తెలియ జేశారు. ఈ కేసులో నిందితుడిని ఎస్ ఐ అదుపులోకి తీసు కున్నారని పేర్కొన్నారు. చిన్న కుమారుడు శంకర్ రెడ్డి, రెడ్డెప్పరెడ్డి బార్య చంద్రకళ కు సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రతినిధులు అండగా వుంటారని ధైర్యం చెప్పారు. రాష్ట్ర అధ్యక్షులు నారాయణ మూర్తి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ చంద్రయ్య లు ఈ సంఘటనపై తీవ్ర ఆవేదనను వ్యక్త పరిచారన్నారు.

# ఆదివారం 21వ తేది నిరుద్యోగ యువతకు అమర్ రాజా కంపెనీ ఆధ్వర్యంలో జాబ్ మేళా.

## అరులైన వారు సద్విని యోగం చేసుకోవాలని మదనపల్లి ఎమ్మెల్యే యం షాజహాన్ భాష పిలుపు.



మదనపల్లి జులై 19, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :ఆదివారం నిరుద్యోగ యువత కు అమర్ రాజా కంపెనీ ఆధ్వర్యంలో జాబ్ మేళా ఏర్పాటు చేయడం జరిగిందని కావున అరులైన వారు సద్విని యోగం చేసుకోవాలని మదనపల్లి ఎమ్మెల్యే యం షాజహాన్ భాష పిలుపు నిచ్చారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే స్వగృహం వద్ద పాత్రుకేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అయన మాట్లాడుతూ మదనపల్లి పట్టణం స్థానిక ఎన్.వి.ఆర్ కళ్యాణ మండపంలో ఆదివారం ఈ నెల 21 వ తేది ఉదయం 10 గంటలకు నిరుద్యోగ యువతి, యువకులకు అమర్ రాజా కంపెనీ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నారని తెలిపారు. కావున మదనపల్లి నియోజకవర్గం లో నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేకోవాల్సిందిగా కోరారు.పదవ తరగతి మరియు ఇంటర్ పెయిల్ లేదా పాస్ అయిన నిరుద్యోగులకు తిరుపతి మరియు చిత్తూరు లో వున్న లో వున్న బ్రాంచ్ లలో ఉద్యోగాలు ఉంటాయిన్నారు. ఈ జాబ్ మేళా కు హాజరైయ్యే వారు ఆధార్ కార్డు, సర్టిఫికెట్స్, తో రావాలని కోరారు. ఈ కార్యక్రమం లో నాయకులు ఎస్ ఎం రఫీ, యర్ర బల్లి వెంకట రమణ రెడ్డి, శేఖర్, వేమయ్య, అన్వర్ బాషా,నాదెళ్ల శివ, గౌస్ అజాం,బాలు స్వామి తో పాటు పలువురు పాల్గొన్నారు.

# నరసన్న పల్లె గ్రామంలో మురికి నీటిని తొలగించండి

## - బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు చంద్రకాంతం ఈశ్వరయ్య



బ్రహ్మంగారి మఠం, జూలై 19(తరణం విలేఖరి) మండల పరిధిలోని నరసన్న పల్లె గ్రామంలో మురికి నీరంతా ఇళ్లల్లోకి రావడంతో, డ్రైనేజీ కాలువలు లేకపోవడంతో నీరంతా రోడ్ల మీదికి రావడం, వీధికి మురికి నీరంతా ఇళ్ల ముందర నిలబడడంతో వాహనాలు కూడా రాకపోకలతో మరింత తీవ్ర ఇబ్బందులు గుర్రై, ఆపరిశుభ్రంగా కాలనీ అంతా మారడం, పిల్లల నుంచి వృద్ధుల వరకు ఇళ్లకే పరిమితమైయ్యారని బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు చంద్రకాంతం ఈశ్వరయ్య అన్నారు. అధికారులు పట్టించుకోకపోవడం, గ్రామస్తులు అనేక సార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లగా పట్టించుకోకపోవడం లేదని కాలనీ వాసులు పేర్కొంటున్నారు. అదే గ్రామానికి చెందిన బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రకాంతం ఈశ్వరయ్య కూడా పత్రికలో ప్రకటనలు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా హామీలు చెప్పడమే తప్ప, పని చేసింది ఏమీ లేదన్నారు. ఈ మురికి నీరుతో దోమల వల్ల విష జ్వరాలు ప్రబలు తున్నాయని, వైద్యాధికారులు కూడా ఈ గ్రామం వైపు చూడక పోవడం శోచనీయమన్నారు. బి.సి. కాలనీలో ఉదయం పొలం పనులకు పెద్దల సైతం వెళ్లిపోతే, పిల్లలు పాఠశాలకు వెళ్ళలేక పోవడం, తల్లిదండ్రులు వచ్చేంత వరకు ఇళ్ళకే పరిమితమైయ్యారని అన్నారు. వృద్ధులు మాత్రం వీధులోనికి రావాలన్న రాలేకపోవడం, గతంలో కూడా కొంతమంది వృద్ధులు కిందపడి కాళ్లు, చేతులు విరిగి హాస్పిటల్ పాలైయ్యారని, ఇప్పటికైనా అధికారులు ఈ గ్రామాలలో డ్రైనేజీ కాలువలను ఏర్పాటు చేసి, మురికి నీటిని తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

# ధాత్రి ఫౌండేషన్ సేవలు స్ఫూర్తిదాయకం.

## బిఓబి బ్రాంచ్ మేనేజర్ అనిల్ కుమార్.




మదనపల్లె జులై 19, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : అన్నమయ్య జిల్లా, మదనపల్లె పట్టణం ముఖ్య కేంద్రంగా ధాత్రి ఫౌండేషన్ అందిస్తున్న సేవలు స్ఫూర్తి దాయకనమని కదిరి రోడ్డులోని బ్యాంక్ ఆఫ్ బరోడా బ్రాంచ్ మేనేజర్ అనిల్ కుమార్ కితాబు నిచ్చారు.బ్యాంక్ ఆఫ్ బరోడా117వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బ్యాంకు సీఎస్ఆర్ యాక్టివిటీసులో భాగంగా శుక్రవారం ధాత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటు వంటి అక్షరధాత్రి స్టడీ సెంటర్ల లోని పేదపిల్లల విద్యాభ్యాసం కోసం విద్యా సామాగ్రిని మరియు ఆనంద నిలయంలోని వృద్ధులకు దుప్పట్లని ధాత్రి ఫౌండేషన్ కార్యాలయంలో వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ శంఖారపు స్వాతి చక్రపాణికి అందజేశారు.ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ నిరుపేద విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం అక్షర ధాత్రి స్టడీ సెంటర్లను ఏర్పాటు చేసి వారికి ఉచితంగా విద్యను అందించడం,అదేవిధంగా నిరాదరణకు గురైన వృద్ధుల ఆలనా పాలన చూస్తున్న దాత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ స్వాతి మరియు చక్రపాణిల సేవలు అమోఘమని కొనియాడారు.ముమ్మందు ధాత్రి ఫౌండేషన్ సేవలు మరింత విస్తరింప చేయాలని ఆయన ఆకాంక్షించారు. భవిష్యత్తు లో ఫౌండేషన్ అభివృద్ధికి తమవంతు సహాయ, సహకారాలు అందిస్తామని స్పష్టం చేశారు.ఇందులో భాగంగా చిన్నారులు, వృద్ధులకు సహకారం అందించిన బ్యాంకు ఆఫ్ బరోడా మేనేజర్ మరియు సిబ్బందికి ధాత్రి ఫౌండేషన్ తరపున డాక్టర్ స్వాతి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్లు మోహన్, అంజయ్య,అసోసియేట్స్ రాజేష్,నవీన్, సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకై మట్టి విగ్రహాలను వినియోగిద్దాం.

### మదనపల్లె ఆర్డీవో హరిప్రసాద్ పిలుపు.



మదనపల్లె జులై 19, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : మట్టి విగ్రహాలతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని,మట్టి విగ్రహాలను మాత్రమే ప్రజలందరూ వినియోగించాలని,జిల్లాలో ఉన్న నీటివనరులను కాపాడాల్సిన బాధ్యత మన అందరిపైనా ఉందని ఆర్డీవో హరి ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం సబ్ కలెక్టర్ కార్యాలయం లోని తన ఛాంబర్ నందు మట్టివిగ్రహాలపై అన్ని శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వినాయక చవితి మరియు దుర్గా పూజ పండుగలకు తయారు చేసే విగ్రహాలను ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారు చేయవద్దని విగ్రహ తయారీదారులకు సూచించారు.ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన విగ్రహాలను నిమజ్జనం చేయడం వల్ల నీటి వనరులు కాలుష్యమ వుతాయని,భూమి సారవంతం తగ్గుతుందని, తాగునీటికి సమస్య ఏర్పడుతుందని,మొత్తంగా పర్యావరణ కాలుష్యం ఏర్పడుతుందన్నారు.ఈ అంశాలను దృష్టిలో పెట్టుకొని ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో చేసిన విగ్రహాలను కొనరాదని మట్టి విగ్రహాలను మాత్రమే వాడాలని నియోజవర్గ ప్రజలందరికీ సూచించారు. ఉత్సవ సమితులు వినాయక చవితి పండుగను జరుపుకు నేటప్పుడు తమవంతు బాధ్యతగా మట్టి విగ్రహాలను మాత్రమే వినియోగించాలని సూచించారు.పిఓపి విగ్రహం తయారు చేసే వారికి తక్షణమే అధికారిక నోటీసులు ఇవ్వాలని, బయటి జిల్లాల నుంచి పిఓపి విగ్రహాలను అనుమతించరాదని అధికారులు ఆదేశించారు. పిఓపి విగ్రహాలు ఎవరికి తయారు చేశారు వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. ప్రజలకు మట్టి విగ్రహాలపై పర్యావరణ బాధ్యత ప్రతి పౌరునిపై ఉందని దీనిపై అవగాహన కల్పించాలని అధికారులు ఆదేశాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మునిసిఫల్ కమిషనర్ ప్రమీల,సీఐ వలి బషు, తాలుకా సీఐ శేఖర్, తహశీల్దార్ రమాదేవి మరియు నియోజవర్గం, అన్ని మండలాల అధికారులు పాల్గొన్నారు.

# మంత్రి నారాలోకేష్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎంపీపీ, జడ్పీటీసీలు రాజీనామా చెయ్యాలి.

### రెండవ సారి వాయిదా పడిన
### మండల సర్వసభ సమావేశం.
### జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు సురేంద్రయాదవ్ డిమాండ్.





మదనపల్లి జులై 19, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :తంబళ్లపల్లి నియోజక వర్గం కురబలకోట మండలం లో ఈ నెల 12వ తేది మండల సర్వసభ సమావేశాన్ని ఏర్పాటు చేసి కోరమ్ లేక సమావేశాన్ని మండల అధికారులు రద్దు చేసిన విషయం తెలిసిందే. తిరిగి అ సమావేశాన్ని 19వ తేది శుక్రవారం ఏర్పాటు చెయ్యగా మరోసారి కురబలకోట మండల సర్వసభ సమావేశం వాయిదా పడింది. అన్నమయ్య జిల్లా టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు సురేంద్ర యాదవ్ అధ్యక్షతన తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్య కర్తలు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ పై అనుచిత వ్యాఖ్యలు చేసి అవమానించిన ఎంపీపీ దస్తగిరి, జడ్పీటీసీ బైసాని జ్యోతి, ఆమె భర్త బైసాని చంద్రశేకర్ లు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ అక్కడికి చేరుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీలు ఎవ్వరు సభకు హాజరు కాలేదు. దింతో సభను వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీఓ తెలిపారు. ఈ నిరసన కార్యక్రమం లో మండల టిడిపి ఎన్నికల కో ఆర్డినేటర్ మల్లి కార్జున నాయుడు, టీడీపీ వాణిజ్య విభాగం అధ్యక్షులు ఎల్లా రెడ్డి, డి.ఆర్ వెంకట రమణ రెడ్డి, పిచ్చల వాండ్లపల్లి సర్పంచ్ సురేంద్ర, బీసీ సెల్ అధికార ప్రతినిధి సదాశివ, తెలుగు యువత అధ్యక్షులు శ్రీనాథ్ రెడ్డి, పులగంటి సూరి, ప్రసాద రావు, రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ కార్యదర్శి సదాశివ, పార్లమెంట్ కార్యదర్శి మోహనరెడ్డి, రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి అయూబ్ బాషా, మండల ప్రధాన కార్యదర్శి రెడ్డి శేఖర్, బిజేపీ రాజా రెడ్డి, బూత్ ఇంచార్జి లక్ష్మన్న, ఉత్తరాది శ్రీనివాసులు, మునీంద్ర, శంకర్ రెడ్డి,మధుకర్ రెడ్డి చంద్ర శేఖర్ రాజు, శివశంకర్, నరసింహులు, మల్లికార్జున, ఆలంవల్లి టీడీపీ కార్యకర్తలు నాయకుల పాల్గొన్నారు.

# కోటపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్....

### సొంత నిధుల నుంచి సైన్స్ ల్యాబ్ కు స్పాన్సర్ చేసిన కలెక్టర్....
### విశ్లేషణాత్మకంగా చదవాలని పిల్లలకు సూచన....





అన్నమయ్య జూలై 19 (తరణం బ్యూరో)శుక్రవారం ఉదయం పీలేరు మండలం కోటపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్.... పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకానికి చెందిన రిజిస్టర్, పాఠశాలకు సంబంధించిన స్టాక్ రిజిస్టర్, పాఠ్యాంశాల ప్లాన్ రిజిస్టర్ తదితర రిజిస్టర్లను పరిశీలించారు. పాఠశాల పిల్లలకు యూనిఫార్మ్, షూస్, స్కూల్ బ్యాగ్, పాఠ్యపుస్తకాలు, డిక్షనరీ, నోటు పుస్తకాలు, వంటివి వచ్చాయా లేదా అని ప్రధానోపాధ్యాయుడిని అడిగి తెలుసుకున్నారు. వీటన్నిటినీ పిల్లలకు త్వరగా అందజేయాలని ప్రధానోపాధ్యాయుడిని ఆదేశించారు. టాయిలెట్ మెయింటెనెన్స్ ఫండ్ ఉపయోగించి పాఠశాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విధులను సరిగా నిర్వర్తించని ఎంఈఓ పద్మావతికి షోకాస్ నోటీసు జారీ చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. అనంతరం పదవ తరగతి పిల్లల తరగతి గదికి వెళ్లి అక్కడి పిల్లలను ఆర్థిక వ్యవస్థ పై పలు ప్రశ్నలను పిల్లలను అడిగారు. పిల్లల జవాబులతో జిల్లా కలెక్టర్ సంతృప్తి చెంది ఇంకా బాగా చదవాలని విశ్లేషణాత్మకంగా ప్రశ్నలు వేసుకొని చదివితే ఇంకా బాగా అర్థమవుతుందని పిల్లలకు సూచించారు. అనంతరం పాఠశాల పిల్లలతో కలిసి మధ్యాహ్నం భోంచేసి మధ్యాహ్న భోజన పథకాన్ని స్వయంగా పరిశీలించారు. సొంత నిధుల నుంచి సైన్స్ ల్యాబ్ ను స్పాన్సర్ చేసిన జిల్లా కలెక్టర్....మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ పిల్లలతో కలిసి భోజనం చేసిన తర్వాత పాఠశాల పిల్లలతో కాసేపు ముచ్చటించారు. పాఠశాలలో వసతులు అన్ని బాగున్నాయా లేదా, పాఠాలు బాగా చెబుతున్నారా లేదా, పాఠశాలలో సమస్యలు ఏమైనా ఉన్నాయా, వంటి ప్రశ్నలను పిల్లల్ని అడగగా పదవ తరగతికి చెందిన యువతేజ మరియు గురు చరణ్ లు తమ పాఠశాలలో పాఠాలు బాగా చెబుతున్నారని, సైన్స్ ల్యాబ్ ని ఏర్పాటు చేస్తే తమకు ఉపయోగకరంగా ఉంటుందని కలెక్టర్ కు తెలపగా... కలెక్టర్ తన నిధుల నుంచి స్కూల్ కి సైన్స్ ల్యాబ్ ఏర్పాటు చేయిస్తానని పిల్లలకు తెలపగా పిల్లలు మరియు ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ తనిఖీలో జిల్లా విద్యాశాఖ అధికారి శివ ప్రకాష్ రెడ్డి, ఏడి ప్రసాద్ బాబు, పీలేరు మండల ఎంఈఓ లు లోకేశ్వర్ రెడ్డి, పద్మావతి, పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనం చేసి మధ్యాహ్నం భోజన పథకాన్ని స్వయంగా తనిఖీ చేశారు

# స్వచ్ఛంద సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో రక్త వారోత్సవాలు

కమలాపురం , జులై 19(తరణం విలేఖరి)రక్త వారోత్సవాల భాగంగానగర పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి సామాజిక ఆరోగ్య కేంద్రం గవర్నమెంట్ హాస్పిటల్ నందు ఆదివారం 21 వ తేదీనమదర్ థెరిసా సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని ట్రస్ట్ అధ్యక్షుడు జూటూరు విజయ్ కుమార్ తెలిపారు. ట్రస్ట్ అధ్యక్షుడు జూటూరు విజయ్ కుమార్ మాట్లాడుతూ నెహ్రూ యువ కేంద్ర %ఉ% స్వచ్ఛంద సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో రక్త వారోత్సవాలు వారం రోజులు పాటు వివిధ ప్రాంతాల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు అందులో భాగంగా జులై 21 తేదీన కమలాపురం నందు రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్న తెలియజేయడం జరిగింది. వర్షాకాలంలో విషపూరిత జ్వరాలు డెంగ్యూ మలేరియా విష జ్వరాల వలన జిల్లాలో రక్తనిధి కేంద్రాల్లో రక్తం నిల్వలు చాలా తక్కువగా ఉన్నాయన్నారు యువతీ యువకులు ఉద్యోగస్తులు వ్యాపారస్తులు స్వచ్ఛంద సేవా ప్రతినిధులు రక్తదాతలు ఆదివారం రోజున స్వచ్ఛందంగా రక్త దానం చేయవలసిందిగా కోరుతున్నాము..వివరాలకు: 9160531138, 90520972157673945613, 9703599095. సంప్రదించాలని కోరారు.

# అధికారులు పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు అమలు చేయాలి

### మండలంలో నీటి సమస్య తలెత్తకూడదు.
### ఉపాధి హామీ పథకం ద్వారా అర్హులందరికీ పనులు కల్పించాలి
### మెగా డీఎస్సీ ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు
### రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి




అన్నమయ్య జూలై 19( తరణం బ్యూరో)అధికారులు పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు అమలు చేసి పేదల సంక్షేమానికి కృషి చేయాలని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం చిన్నమండెం మండల సమావేశ భవనంలో మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... గతంలో అభివృద్ధికి నోచుకోని చిన్నమండెం మండలంలో అధికారులు పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు అమలు చేసి పేదల సంక్షేమానికి కృషి చేయాలన్నారు. అధికారులకు ఎటువంటి సమస్యలు వచ్చినా వెంటనే తమ దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవచ్చు అన్నారు. మండలంలో నీటి సమస్య తలెత్తకుండా ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. నీటి సరఫరాకు సంబంధించి పైప్లైన్ లీకేజీ ఉన్నట్లయితే వెంటనే మరమ్మతులు చేపట్టాలన్నారు.విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆర్టీసి బస్సులు సకాలంలో నడపాలని బస్టాండ్ పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచి బస్టాండ్ నందు ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలన్నారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా అర్హులైన పేదలందరికీ జాబ్ కార్డులు మంజూరు చేసి పని కల్పించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని పేదల కోసం సమర్థవంతంగా నిర్వహిస్తోందని ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు మెరుగైన జీవనోపాధి కల్పించే విధంగా సంబంధిత అధికారులు కృషి చేయాలన్నారు. పనిచేసే ప్రాంతంలో కూలీలకు ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం అన్ని వసతులు ఉండేటట్లు చూడాలన్నారు. అధికారులు ఉపాధి హామీ పథకం పనుల నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గతంలో ఇచ్చిన హామీ ప్రకారం యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో మెగా డీఎస్సీ ద్వారా గతంలో ఎన్నడూ లేని విధంగా 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేసేందుకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. దీపం పథకం ద్వారా అరుపులైన పేద కుటుంబాలకు గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేసిన ఘనత మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. అదేవిధంగా డ్వాక్రా గ్రూపులు ఏర్పాటు చేసి డ్వాక్రా మహిళలకు తక్కువ వడ్డీకే రుణాలు అందజేసి డ్వాక్రా సంఘాలను బలేపేతం చేయడం జరిగిందన్నారు. హౌసింగ్ అధికారులు ఇల్లు లేని ప్రతి పేదవారికి ఇల్లు మంజూరు చేసేందుకు కృషి చేయాలని ప్రస్తుతం వివిధ దశలలో ఉన్న ఇళ్ల నిర్మాణాలను త్వరితగతను పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. రాబోయే రోజులలో కుల, మత, ప్రాంత భేదాలు లేకుండా అధికారులు ప్రభుత్వ పథకాలు అమలు చేసి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఈవో రమణారెడ్డి, ఎంపీపీ సుధా మాధురి, ఎంపీడీవో రామకృష్ణ, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దోమలు కుట్ట కుండా దోమతెరలు వాడండి..

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిడాక్టర్ నాగరాజ్.



కడప, కార్పొరేషన్ జూలై 19(తరణం విలేకరి)దోమలు కుట్టకుండా ప్రతి ఒక్కరు దోమతేరాలు వాడాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖదీకారి డాక్టర్ నాగరాజు అన్నారు. శుక్రవారం ఇందిరానగర్ లో జరిగిన ఫ్రైడే డ్రై డే ర్యాలీ లో ఆయన పాల్గొన్నారు. వారానికి ఒక్కసారి ఇళ్ల లోని తోట్లు, కుండలు, కూలర్లు శుభ్రంచేసుకోవాలన్నారు.నీళ్లు కాచుకొని చల్లార్చి త్రాగాలని, పొడ, మచ్చలు వున్నవారు ఏఎన్ఎం కుతెలియచేయాలని చెప్పారు. గ్రామం లోని మురికి కాల్వలను శుభ్రం చేయాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో మెడికల్ ఆఫీసర్ పెన్నా సాగర్, అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ వెంకటరెడ్డి, మలేరియా సబ్ యూనిట్ ఆఫసర్ నాగలక్ష్మి రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు

20.07_Thur-Tharanam 1-8.qxd 7/19/2024 7:52 PM Page 5



# రైతు రుణమాఫీ అంటూ లింకులు వస్తే ఓపెన్ చేసి మోసపోవద్దు

సైబర్ నేరస్థుల నుండి జాగ్రత్త వహించాలని జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల హెచ్చరించారు నిర్మల్ జులై 19(తరణం బ్యూరో ) సైబర్ నేరగాళ్లు ఎప్పటికప్పుడు ట్రెండు మార్చి ప్రస్తుతం ప్రభుత్వం రుణమాఫీ చేస్తున్న దాన్ని కూడా హ్యాక్ చేసి మోసం చేస్తున్న వారి పట్ల జాగ్రత్త వహించాలని నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల రైతులను కోరారురైతు రుణమాఫీ అంటూ లింకులు వస్తే ఓపెన్ చేయకండి. 1930 కి ఫిర్యాదు చేయలని అన్నారు ఇటీవల కాలంలో ఏదైనా ఒక కార్యక్రమం ప్రభుత్వం మొదలు పెట్టగానే సైబర్ నేరగాళ్లు మోసాలు చేయటం కోసం అట్టి కార్యక్రమాన్ని ఆన్లైన్ ద్వారా మోసం చేయటం అధికమవడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ డా .జానకి షర్మిల హెచ్చరించారు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ కార్యక్రమం నేపథ్యం లో కొందరు సైబర్ నేరస్థులు ఎదో ఒక బ్యాంకు పేరిట, వాట్స్ యాప్ ప్రొఫైల్ బ్యాంకు పేరు మరియు బ్యాంక్ పిక్చర్ లోగో తో వాట్స్ యాప్ లో ఏపీక్ ఫైల్స్ పంపిస్తున్నారు. దీన్ని మనము ఆక్సిప్టు చేస్తే లేదా ఇన్స్టాల్ చేస్తే మన వాట్స్ యాప్ మన ఫోన్ వాళ్ళ కంట్రోల్ కీ వెళ్లి పోతుంది, అంతే కాకుండా మనకు వచ్చే మెస్సేజ్ లు ఓటీపీ లు అన్నీ వారికి వెళ్ళటం జరుగుతుందని వివరించారు . దీని ద్వారా సైబర్ నేరస్థులు మన గూగుల్ పే,ఫోన్ పేయ్ యూపీ ఐ ద్వారా డబ్బులు దోచేస్తున్నారు. ట్రేండింగ్ లో వున్న టాపిక్ ద్వారా ఏపీక్ ఫైల్స్ పంపి డబ్బులు కొట్టేస్తున్నారు. కాబట్టి అందరికి మనవి చేసేది ఏమంటే ఏదయినా గుర్తించదగని ఏపీక్ ఫైల్స్ వచ్చిన లేదా తెలియని లింకులు వస్తే మీరు ఎట్టి పరిస్థితిలో క్లిక్ కానీ ఇన్స్టాల్ కానీ చెయ్యకూడదు. ఎవరైనా ఏదయినా నేరానికి గురి అయితే వెంటనే ఎలాంటి ఆలస్యం చెయ్యకుండా 1930 కీ కాల్ చెయ్యండి లేదా



డబ్ల్యూ డబ్ల్యూ సైబరక్రైమ్ గౌట్ ఇన్ లో రిపోర్ట్ చెయ్యండని తెలిపారు ఎవరైనా సైబర్ నేరానికి గురి అయినట్లయితే వీలైనంత తొందరగా దగ్గరలోని పోలీస్ స్టేషన్ కి రిపోర్ట్ చేయడం ద్వారా మీరు కోల్పోయిన డబ్బును తిరిగి పొందే అవకాశం ఉంటుందని దీన్ని గమనించి పోలీసులతో ఎప్పటికప్పుడు సహాయ సహకారాలు తీసుకోవాలని ఎస్పి డాక్టర్ జానకి షర్మిల కోరారు

# నెహ్రూ నగర్ కాలనీ సమస్యలపై పర్యటించిన బీజేపీ అసెంబ్లీ ఇంఛార్జి.. రవికుమార్ యాదవ్



శేరిలింగంపల్లి, జూలై 19 (తరణం ప్రతినిధి) శేరిలింగంపల్లి నియోజకవర్గంలోనీ లింగంపల్లి డివిజన్ పరిదిలో గల నెహ్రూ నగర్ లో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేవని స్థానిక కాలనీ వాసులు తెలియజేయగా లింగంపల్లి కంటే స్టెడ్ కార్పొరేటర్ ఎల్లేష్, బీజేపీ శ్రేణులతో కలిసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్ పర్యటించారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ..కాలనీలోగత కొన్ని సంవత్సరాల క్రితం వేసిన రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ వేశారు అని, చాలా రోడ్లు పూర్తిగా పాడైపోయాయని అన్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించేలా చూస్తామని హామీ ఇచ్చారు. కానీ పక్షంలో ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి తో మాట్లాడి వారి నిధులతో అయిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాసప్ప, శంకర్, ప్రవీణ్, రవి, కిరణ్, రాజు, సతీష్, నరేష్, సంతోష, మైల, పద్మ. కిట్టు, సాయి, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ సీఎం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జులై 19(తరణం బ్యూరో ) రైతు రుణ మాఫీ నేపథ్యం లో రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా,నిర్మల్ జిల్లా నిర్మల్ మండలం లోని న్యూ పోచంపాడ్ గ్రామం లోగల ఎల్లపెల్లి క్లస్టర్ రైతు వేదిక నుండి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు రుణమాఫీకి సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు పలు సూచనలు చేశారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రుణమాఫీ ప్రక్రియ మూడు దశలలో జరుగుతుందని, మొదటి దశలో లక్ష రూపాయల వరకు, రెండవ దశలో లక్షన్నర వరకు, మూడవ దశలో రెండు లక్షల వరకు రుణ మాఫీ జరుగుతుందన్నారు. ఈ ప్రక్రియ లో ఏవైనా ఇబ్బందులు తలెత్తితే సత్వర పరిష్కారానికి మండల, జిల్లా స్థాయిలలో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులు బ్యాంకు లలో ఇబ్బందులు పడకుండా బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశామన్నారు. అనంతరం వీసీ కి హాజరైన రైతులకు కలెక్టర్ కృతజ్ఞత లు తెలిపారు.ఈ సమావేశం లో డి ఏ ఓ అంజి ప్రసాద్, డిస్ట్రిక్ట్ లీడ్ మేనేజర్ రామ్ గోపాల్, ఎం ఆర్ ఓ సంతోష్, మాజీ సర్పంచ్ లు, ఎం పీ పీ, ఏ ఈ ఓ లు, వివిధ సంఘాల రైతు నాయకులు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.





# ప్రజాపాలనలో రైతు రుణ మాఫీ మాటఇచ్చి నిలుపు కున్నాం

## పిఎ సి ఎస్ చైర్మన్ శ్రీనివాస రెడ్డి
## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి రాహుల్ ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం



ఖానాపూర్ జులై 19(తరణం బ్యూరో ) రైతు రుణమాఫీ సంబరాల్లో భాగంగా ఖానాపూర్ మండలంలోని బీర్ణంధీ , సుర్జపూర్ గ్రామాల్లో ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అదేశాలమేరకు రుణ మాఫీ చేసిన సందర్భంగా రాహూల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ చిత్రపటానికి ఘనంగా పాలభిషేకం చేయడం జరిగింది. గ్రామ రైతులు ఘనంగా అభినందనలు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుందని ఖానాపూర్ టి ఎస్ ఎస్ చైర్మన్ ఇప్ప శ్రీనివాసరెడ్డి అన్నారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మంత్రివర్గానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో ఖానాపూర్ పిఏసిఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, వెంకాగౌడ్,తాజా మాజీ ఎంపీటీసీ జంగిలి శంకర్, రాజు నాయక్, శ్రీనివాస్ , గంగన్న, రామచందర్ , మల్లేశ్, బలరాం, సంగు పటేల్, భీమన్న, లాగేల రాజన్న, రైతులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# సీఎం చేతులు మీదుగా రైతు రుణమాఫీ ప్రారంభం, ఆగస్టు 15 లోపు పూర్తి చేస్తాం.

## .నీలం మధు ముదిరాజ్

పఠాన్ చేరు, జూలై 19 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం నేడు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రైతు రుణమాఫీ ప్రారంభించారని మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఈ సందర్భంగా జిన్నారం మండలం సోలక్ పల్లి రైతు వేదికలో సంబరాలను ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తో కలిసి హాజరయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం రైతు రుణమాఫీ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ..ఎన్నికల్లో ఏడుపాయల దుర్గమ్మ పై ఒట్టు పెట్టి ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు15 లోపు రుణమాఫీ పక్కాగా అమలు చేశామని తెలిపారు. మాజీ మంత్రి హరీష్ రావు రాజీనామాకు సిద్ధంగా ఉండాలని ఆయన డిమాండ్ చేశారు. అభివృద్ధి, సంక్షేమాని దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ పార్టీలో అందరిని కలుపుకుని వెళతామన్నారు అలాగే ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, గాలి అనిల్ కుమార్ ను కలుపుకుని పోతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గాలి అనిల్ కుమార్, మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, మండలాధ్యక్షులు వడ్డె కృష్ణ, కార్పొరేటర్ పుష్ప నగేష్ యాదవ్, విజయ్ కుమార్, ప్రభాకర్, మహేష్, శ్రీనివాస్,



మాణిక్యావు, వెంకటేశ్, శ్రీశైలం, భాస్కర్, మల్లేష్, గణేష్, సత్యా నారాయణ, మల్లేష్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు సోకకుండా చర్యలు కౌన్సిలర్ ఫౌ జియా షబ్బీర్ భాష



ఖానాపూర్ జులై 19(తరణం బ్యూరో )సిజనల్ వ్యాధులు ప్రబలకుండా 12వ వార్డు సుభాష్ నగర్ లో ఫ్రైడే డ్రై డే లో భాగంగా కౌన్సిలర్ ఫౌజియ షబ్బీర్ పాషా ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు జ్వరాలతో బాధ పడుతున్న రోగుల రక్త నమూనాలు సేకరించిన వైద్య సిబ్బందిఖానాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు సుభాష్ నగర్ లో నిల్వ ఉన్న నీటిలో లార్వా తయారై విష జ్వరాలు మలేరియా డెంగ్యూ లాంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని ఇండ్లలో కూలర్లలో,నీటి కుండిలలో,చెట్ల కుండిలలో పరిసరాల్లో నీరు నిల్వ ఉంచకుండ జాగ్రత్తలు తీసుకోవాలని కౌన్సిలర్ ఫౌజియ షబ్బీర్ పాష ఆధ్వర్యంలో అవగాహన కల్పించడం జరిగింది.జ్వరాలతో బాధ పడుతున్న రోగుల రక్త నమూనాలను వైద్య సిబ్బంది నారాయణ సేకరించారు ఈ కార్యక్రమంలో షబ్బీర్ పాషా,ఏ ఎన్ ఎం పద్మ,మెప్మా సిబ్బంది నారాయణ,ఆశ వర్కర్ పుష్ప,అంగన్వాడీ టీచర్ సరోజ మమత,తదితరులు పాల్గొన్నారు

# పాపిరెడ్డినగర్ కాలనీ సమస్యల గురించి పర్యటించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను సత్వరమే పరిష్కరించేలా కోరిన..అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్

శేరిలింగంపల్లి, జూలై 19 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోనీ లింగంపల్లి డివిజన్, పాపిరెడ్డినగర్ లో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక డ్రైనేజీ పొంగిపొర్లి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానిక కాలనీ వాసులు తెలియజేయగా లింగంపల్లి కంటెస్టెడ్ కార్పొరేటర్ ఎల్లేష్, బీజేపీ శ్రేణులతో కలిసి పర్యటించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కాలనీలో కొన్ని సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన డ్రైనేజీ వ్యవస్థ, చాలా వరకు పూర్తిగా పాడైపోయాయని, లైన్లు మార్చాల్సిన అవసరం ఉందని అన్నారు. కాలనీ సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడగా వారు సత్వరమే పరిష్కరించేలా చూస్తామని హామీ ఇచ్చారు. వారు చేయలేని పక్షంలో తన సొంత నిధులతోనైనా పూర్తి చేయిస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజుశెట్టి, రమేష్, నరసింహ, నర్సింగ్ యాదవ్, నీలకంఠ రెడ్డి, అజరత్, సిద్దు, రాజమణి, మీనమ్మ, కృష్ణవేణి, జ్యోతి, మహేష్, శ్యామ్, స్వప్న, అంకమ్మ, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు



20.07_Thur-Tharanam 1-8.qxd 7/19/2024 7:52 PM Page 6



# బీడీ కార్మికుల పిల్లలు స్కాలర్షిప్ కు దరఖాస్తులు చేసుకోవాలి

### జిల్లా వైద్యాధికారి డాక్టర్ మహేష్ బాబువెల్లడి

నిర్మల్ జులై 19(తరణం బ్యూరో ) కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరు అయిన బీడీ కార్మికుల పిల్లల విద్యా స్కాలర్షిప్ లకు దరఖాస్తులు చేసుకోవాలని నిర్మల్ జిల్లా కేంద్ర వైద్యాధికారి ఎన్ మహేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు దరఖాస్తులు ఆన్లైన్ లో చేసుకోవాలని చివరి తేదీ ఆగస్టు 31 వరకు ఉంటుందని మహేష్ బాబు పేరు కొన్నారు అర్హులైన బీడీ కార్మికులందరూ తమ పిల్లలకు ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు

# పోలీస్ అధికారులు ప్రజలకు అందుబాటులో పనిచేయాలి

### మహిళా చిన్నారుల భద్రత సీఎం ఆదేశాలు పాటించాలి

### సెట్ సమావేశంలో ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల



నిర్మల్ జులై 19(తరణం బ్యూరో ) పోలీస్ అధికారులు ప్రజలతో మమేకమై నిర్మల్ జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్లో పనిచేయాలని ఎస్పీ జానకి షర్మిల సెట్ సమావేశంలో అధికారులను ఆదేశించారు మహిళలు చిన్నారుల భద్రత తో పాటు డ్రగ్స్ మాఫియా సైబర్ నేరగాల్లా, ప్రభుత్వం పిడిఎఫ్ బియ్యం అక్రమ రవాణా పై డెఘా కన్నీయ్యాలని ఆదేశించారు సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కొత్త చట్టాల అమలు చేసి భూ ఆక్రమణ తప్పుడు రిజిస్ట్రేషన్ విధి రౌడీల లను అరికట్టి కఠిన విధంగా చర్యలు చేపట్టాలని కేసు నమోదు చేయాలని ఎస్పీ ఆదేశించారు సాధారణ పోలీస్ కానిస్టేబుల్ హెడ్ కానిస్టేబుల్ స్థాయి నుండి.ఎస్ ఐ సీఐ డిఎస్పి ఎ ఎస్ పి ఎ సి పి వరకు విధుల్లో ఉండాలని డి ఎస్పీ పోలీస్ స్టేషన్ లు ఆకస్మిక తనిఖీ చెయ్యాలని అన్నారు స్టేషన్ల వారిగా వాహనాల తనిఖీ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన వారిపై చర్యలు ఎస్సీ ఎస్టీ ఆక్ట్ కేసుల కప్పర పరిష్కారం హాలో పట్టణాల్లో గల సీసీ కెమెరాలు పనిచేయడం, ప్రజా పిర్యాదుల పట్ల శ్రద్ధ వహించాలని ఎస్పీ ఆదేశించారు

# కర్నూలు రేంజ్ డీఐజీ ని కలిసిన యల్లటూరు




రాజంపేట. జూలై 19 తరణం) ప్రతినిధి) కర్నూలు రేంజ్ డీఐజీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కోయ ప్రవీణ్ ను రాజంపేట జనసేన పార్లమెంట్ ఇంచార్జి యల్లటూరు శ్రీనివాసరాజు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు యల్లటూరు శివరామరాజు, కడిమెల్ల శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వ హయాంలో ప్రజాస్వామ్యం ఖూనీ..



రాజంపేట. జూలై. 19 (తరణం ప్రతినిధి)వైకాపా గత ఐదేళ్ల పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని రాజంపేట తెలుగు తమ్ముళ్లు విమర్శించారు. శుక్రవారం పార్లమెంట్ కార్యాలయంలో టీడీపీ నేతలు మాట్లాడుతూ రాజ్యసభ సభ్యుడైన మేడా రఘునాథరెడ్డి ప్రజా సమస్యలు పక్కదారి పడుతున్నాయనడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని వారు ఎద్దేవా చేశారు. గడచిన సైకో, నియంత, నికృష్టమైనపాలనలో వ్యవస్థలు నిర్వర్యమైపోయాయని, అవినీతి వేళ్ళూనుకుపోయిందని, హత్యా రాజకీయాలను పెంచి పోషించారని., అటువంటి ప్రభుత్వానికి ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పి ఇంటికి పంపించారన్నారు. ఇప్పటికైనా ప్రజా రంజకమైన పాలన అందించే ప్రస్తుత పాలన మీద విమర్శలు మానుకొని తమ పని చేసుకోవాలని వారు హితవు పలికారు. కేవలం రాజ్యసభ సభ్యుడిననే ఉనికి కోసమే ఇటువంటి నిరాధారమైన ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట టిడిపి పట్టణ అధ్యక్షులు డి.ఆర్.ఎల్ మణి, మాజీ టిడిపి మండలాధ్యక్షులు సుబ్రహ్మణ్యం నాయుడు, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, మండల ఉపాధ్యక్షులు సతీష్ రాజు, రామ్మోహన్

# నల్ల పోచమ్మ ఆలయ అభివృద్ధికమిటీ అధ్యక్షులుగా కల్వకుంట్ల నారాయణ

ఖానాపూర్ జులై 19(తరణం బ్యూరో ) ఖానాపూర్ పట్టణంలో గత రెండు సంవత్సరాల క్రితం నిర్మాణం చేసి స్థాపించిన శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ ఆలయ అభివృద్ధి కమిటీ ఎన్నికలు శుక్రవారం ఏకగ్రీవంగా జరిగాయి అధ్యక్షులుగా కల్వకుంట్ల నారాయణ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రధాన కార్యదర్శిగా బక్కశెట్టి లక్ష్మణ్ మాజీ సర్పంచ్ కోశాధికారిగా సిరిపురం నాగరాజు మాజీ ఎంపిటిసి ఉపాధ్యక్షులుగా బీసీ రాజన్న మాజీ ఎంపిటిసి ఇస్తారు రాములు సహకార దర్శిగా రాచమల్ల రాజశేఖర్ ఉప కోశాధికారిగా దేవుళ్ళ రాజేశ్వర్ ప్రచార కార్యదర్శిగా ఘంటసాల గంగాధర్ కొండ ప్రశాంత్ ముఖ్య సలహాదారులుగా కడుకుంట్ల నర్సింలు దాసరి బాపన్న నారపాక నరసయ్య సిరిపురపు లింగన్న భూక్యా కాశిరాం మంత్రరాజ్యం దేవేందర్ ద్యావతి రాజేశ్వర్ కూచంపల్లి గంగాధర్ యేసురాశ్వర్ బుట్టి లక్ష్మణ్ సొన్నాయిల రవి సుంకరపల్లి లక్ష్మణ్ కార్యవర్గ సభ్యులుగా జక్కుల నాగరాజు కడకుంట రవి కతర్వాక రాజేశ్వర్ చిలుకూరి ఇస్తారి ఓర్సు తిరుపతి తదితరులు ఎన్నికయ్యారు రానున్న రోజుల్లో ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారి



ఉపాధ్యక్షులు కల్వకుంట్ల నారాయణ బక్షటి లక్ష్మణ్ బిసి రాజన్న సిరిపురం నాగరాజులు కోరారు

# ఉట్నూర్ మండలంలోని కేబీ కాంప్లెక్స్ లోస్పోర్ట్స్ స్కూల్, ఐటిఐ కళాశాల ఆకస్మిక తనిఖీ :

### విద్యార్థులతో కలసి భోజనం చేసిన ఎమ్మెల్యే : బొజ్జు పటేల్

ఖానాపూర్ (ఉట్నూర్) జులై 19(తరణం బ్యూరో )విద్యార్థులకు నాణ్యమైన ప్రమాణాలతో కూడిన విద్యనందించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శుక్రవారం ఉట్నూర్ మండలంలోని కేబి కాంప్లెక్స్ లో స్పోర్ట్స్ స్కూల్ ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు.పాఠశాల విద్యార్థులతో మాట్లాడుతూ.. పాఠశాలలో అందిస్తున్న విద్య, వైద్య భోజన సదుపాయాల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులతో పాటు క్యూలో నిలబడి పల్లెంలో ఆహారం తీసుకోని విద్యార్థులతో కలసి భోజనం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ.విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రతిరోజు మెనూ ప్రకారం పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని సూచించారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలనీ అన్నారు.నిత్యం పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రతిరోజు వంటగది, స్టోర్ రూం, తాగునీరు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలని ఉపాధ్యాయులకు సూచించారు. వర్షకాలంలో దోమల వలన వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా, వసతి గృహ పరిసరాలలో వర్షపు నీరు నిలువ ఉండకుండా చూడాలని సూచించారు.విద్యార్థులు చదువుతో పాటు అన్ని



రంగాల్లో రాణించాలన్నారు.పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కారిస్తామని తెలిపారు. అనంతరం ఐటిఐ కళాశాలను సందర్శించారు.కళాశాలలో గల పరికరాలు,యంత్రాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా విద్యాలయాల్లో మెరుగైన సదుపాయాలు కల్పించాలి

### జిల్లా కలెక్టర్ అభిలాష ఆదేశం



నిర్మల్ జులై 19(తరణం బ్యూరో ) కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.

శుక్రవారం సాయంత్రం కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో కల్పిస్తున్న సౌకర్యాలపై ప్రిన్సిపాల్స్, ప్రత్యేకాధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ప్రత్యేకాధికారులంతా నిరంతరం కేజీబీవీలను తనిఖీలు చేయాలనీ, సమస్యలను గుర్తించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. తనిఖీలకు సంబంధించిన సమాచార నివేదికలను అందజేయాలన్నారు. మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి, నాణ్యతను తెలుసుకోవాలని, విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం, అల్పాహారం అందేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వంటగదిని ప్రతిరోజూ పరిశుభ్రంగా ఉంచాలని, వంటకు నాణ్యమైన కూరగాయలను, వస్తువులను మాత్రమే వాడాలని సూచించారు. కిచెన్ గార్డెన్లను నిర్వహించాలని, ప్రతీ కేజీబీవీలో రక్షణ గోడ, త్రాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, మెరుగైన డ్రైనేజీ వ్యవస్థ లాంటి సౌకర్యాలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాలల్లో అన్ని రకాల కమిటీలను ఏర్పాటు చేసి ఇందులో విద్యార్థులను భాగస్వామ్యం చేయాలన్నారు. వర్షాకాలం నేపథ్యములో దోమలు వ్యాప్తి చెందకుండా చుట్టుపక్కల ప్రాంతాల్లో మురుగు నీరు నిల్వకుండా చర్యలు చేపట్టాలని, ఫాగింగ్, ఆయిల్ బాల్స్ వేయాలన్నారు. వైద్య శిబిరాలు నిర్వహించాలని, ప్రతి కేజీబీవీ లో అనారోగ్యబారిన పడిన విద్యార్థులకు ప్రత్యేక గదిని ఏర్పాటుచేయాలని సూచించారు. ప్రతీ కేజీబీవీలో సిసి కెమెరాలు ఏర్పాటుచేయాలని, నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. విద్యార్థులకు మెరుగైన విద్య బోధన చేయాలనీ, ఉన్నత ఫలితాలు సాధించేలా కృషి చేయాలని సూచించారు. అనంతరం మండలాల వారిగా కేజీబీవీలలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను, సమస్యల పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలు, తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డీఈవో రవీందర్ రెడ్డి, ప్రత్యేక అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జూలై 21న స్వామి వారి పౌర్ణమి కళ్యాణం

### శనివారం స్వామివారికి స్తపన తిరుమంజన సేవ
### - ఆదివారం ఆలయంలో వ్యాస పౌర్ణమి వేడుకలు
### - టీటీడీ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు
### - ఆలయ డిప్యూటీ ఈవో నటేష్ బాబు

ఒంటిమిట్ట జూలై 19 తరణం విలేఖరి రెండవ అయోధ్యగా పేరుగాంచిన ఒంటిమిట్ట కోదండ రామాలయంలో శనివారం స్వామివారికి తిరుపతి తిరుమల దేవస్థానం ఆధ్వర్యంలో స్తపన తిరుమంజన సేవా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా స్వామివారికి టీటీడీ అధికారులు పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. అర్చకులు పవిత్ర జలాలతో, సుగంధ ద్రవ్యాలతో, చందనం లేపనములతో శాస్త్రోక్తంగా అభిషేకాలు నిర్వహిస్తారు. ఆదివారం వ్యాస పౌర్ణమి సందర్భంగా ఒంటిమిట్ట కోదండ రామాలయంలో టిటిడి అధికారులు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నారు. ఇందులో భాగంగా అన్నమాచార్య సంకీర్తనలు, హయగ్రీవ స్తోత్రము, వ్యాస పౌర్ణమి విశిష్టత వివరిస్తారు. ఉదయం స్వామివారికి సుప్రభాత సేవ, సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం, ఆదిత్య హృదయం,



శ్రీరామ రక్షా స్తోత్రము, హనుమాన్ చాలీసా హయగ్రీవ స్తోత్రము, రక్షణ మూర్తి స్తోత్రము ఉంటాయన్నారు. స్వామివారికి నాదస్వర వాయిద్యము, అంగరంగ వైభవంగా స్వామివారి పౌర్ణమి కళ్యాణం నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. స్వామి వారి కళ్యాణంలో భక్తులు పాల్గొనాలని, స్వామి వారి కృప పొందాలని వారు కోరారు.

# హిందూ దేవాలయాల పరిరక్షణ కొరకు

## బిజెపి సీనియర్ కె, కృష్ణ కె, చంద్ర నాయుడు



లక్కిరెడ్డిపల్లి , జులై 19 తరణం విలేఖరిమండలంలోని బిజెపి సీనియర్ నాయకులు కే .కృష్ణ , కె జయచంద్ర నాయుడు హిందూ దేవాలయాలను మరియు ఆస్తులను పరిరక్షించాలని కోరారు. గత ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం దేవాదాయ శాఖ భూములను, ఆస్తులను దోచుకున్నారు. అంతేకాదు ఆస్తులను బినామీ పేర్ల పై రాయించడం జరిగింది. అదే విధంగా తిరుమల దేవస్థానంలో పరిపాలన విభాగం ఇతర మతస్థులకు ఇచ్చి లడ్డు ప్రసాదాలు సరైన నాణ్యత లేక పోవడం భక్తులకు సరైన సదుపాయాలు కల్పించక పోవడం లాంటి కార్యక్రమాలు ఎన్నో జరిగాయి. దేవాదాయ శాఖ భూములు మరియు ఆస్తులపై సమగ్రమైన విచారణ జరిపి ఒక ప్రత్యేకమైన చట్టం తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వానికి వారు విజ్ఞప్తి చేశారు . తప్పు చేసిన వారు ఎంతటి రాజకీయ నాయకులైన వారిని బహిష్కరించి ఒక ప్రత్యేకమైన చట్టం ద్వారా రాజకీయంలో నుంచి తొలగించేలా చూడాలని భావించారు. అంతేకాకుండా రాష్ట్రంలో ఉన్నటువంటి ధర్మ పీఠాధిపతులు, స్వాములు దేవాదాయ శాఖ భూములపై ఆస్తుల పై స్పందించాలని విజ్ఞప్తి చేశారు.

# గోపులాపురంలో నీటి కష్టాలు





కమలాపురం , జులై 19(తరణం విలేకరి)కమలాపురం మండలం సి.గోపులాపురం గ్రామంలో గత మూడు రోజులుగా త్రాగునీరు రాక గ్రామ ప్రజలు అవస్థలు పడుతున్నారు గత మూడు రోజుల నుంచి ఈ గ్రామానికి రావలసిన నీరు రావడం లేదు గ్రామానికి సమీపంలోనే ఎర్రగుంట్లకు నీరు వెళ్లేందుకు పైపులను ఉన్న నీరు ఎందుకు రాలేదో అర్థం కావడంలేదని గ్రామస్తులు వాపోతున్నారు.నీరు ప్రధానమని ఆ నీరు లేకపోతే మా పరిస్థితి ఏంటని ,అధికారులు నీరు అందించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు .వర్షాలు పడుతున్నప్పటికీ గోపులాపురానికి నీటి కష్టాలు తప్పని పరిస్థితి ఆ గ్రామంలో ఎక్కువ శాతం పశుపోషణ పై జీవనం సాగిస్తున్నారు ఇటు పశువులకు నీరు లేక ఇబ్బంది పడుతున్న పరిస్థితి, ఇంత నీటి కష్టాలు పడుతున్న ఏ ఒక్క అధికారి కూడా ఆ గ్రామం వైపు దొంగ చూడడం లేదని ఆ గ్రామస్తులు ఆవేదన చెందారు నీటి కష్టాలు తీర్చుకునేందుకుగ్రామ పొలాల్లో రైతుల మోటార్ల వద్ద నీరు ఇటు మనుషులకు అటు పశువులకు దాహం తీర్చేందుకు తెచ్చుకుంటున్న గత మూడు రోజుల నుంచి ఇదే పరిస్థితినిఇలా మోటార్ల వద్దకు వెళ్లి నీటిని తెచ్చుకోవాలంటే చాలా కష్టంగా ఉందంటు గ్రామస్తులు తెలుపుతున్నారుత్రాగునీరు లేక ప్రజలు. పశువులు ఎలా జీవించాలంటూ ఆ గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారుఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు నీరు వచ్చేలా చేయాలని గ్రామస్తులు వేడుకుంటునారు.

# ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట

## ఎన్ఫోర్స్మెంట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు



సిద్ధవటం జూలై 19( తరణం విలేఖరి) సిద్ధవటం మండల పరిధిలో ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండా పెన్నా నది పరివాహ ప్రాంతాల్లో ఎస్ రాజంపేట మూలపల్లె, దేగనివారిపల్లి టక్కోలుప్రాంతాల్లో రాత్రి వేళలో ఇసుక రవాణా జరుగుతున్నట్లు ఫిర్యాదులు రావడంతో ఉన్నత అధికారుల ఆదేశాల ప్రకారం ఇసుక రవాణా అడ్డుకట్ట వేసేందుకు జెసిపి యంత్రాలతో వాహనాలు వెళ్లకుండా గోతులు తీశామని ఎన్ఫోర్స్మెంట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు వెల్లడించారు ఎవరైనా కూడా ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు గురువారం తెల్లవారుజామున బండి కనుమ వద్ద ఎటువంటి బిల్లులు లేకుండా ఇసుక తరలిస్తున్న వాహనాన్ని కడప పోలీసులు పట్టుకున్నారని డాక్టర్ వాహన యజమాని పోలీసులు విచారిస్తే మూలపల్లి పెన్నా నది నుండి తరలించినట్లు విచారణ తేలిందని ఉన్నతాధికారుల ఆదేశి ప్రకారం ఇసుక అక్రమ రవాణా జరగకుండా గట్టి నిర్ణయం తీసుకుంటున్నామని దేగని వారి పల్లె పెన్నా నదిలో ఇసుక రవాణా జరగకుండా గట్టి చర్యలు చేపడుతున్నావు అని అన్నారు ఈ కార్యక్రమంలో ఎన్ఫోర్స్మెంట్ ఎస్సై రవిబాబు వీఆర్వోలు చంద్ర, చెన్నకేశవులు వీఆర్ఏ రమణ ఎన్ఫోర్స్మెంట్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు

# డ్రైనేజీ వ్యవస్థ పై ప్రత్యేక దృష్టి సాగించాలి

## - జనసేన నాయకుడు మధుస్వామి





ఒంటిమిట్ట జూలై 19 తరణం విలేఖరి రెండవ అయోధ్యగా పేరుగాంచిన ఒంటిమిట్ట కోదండ రామాలయం వెలిసిన గ్రామమైన ఒంటిమిట్టలోని డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరించాలని ఒంటిమిట్ట మండలానికి చెందిన జనసేన నేతమధు స్వామి అన్నారు. ఆయన శుక్రవారం ఒంటిమిట్టలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భారతదేశం లోనే ఒంటిమిట్ట ఆధ్యాత్మికంగా ఎంతో నేర్పే చేతలు గడిచిన విషయం మీకు తెలిసేదే ఇలాంటి గ్రామంలో మొదటి నుంచి పంచాయతీ పరంగా ఎన్నో సమస్యలు తలెత్తుతూ ఉన్నాయి ఏ ప్రభుత్వాలు వచ్చినా ఆధ్యాత్మికంగా ఉట్టిపడే ఏకశిలా నగరం ఒంటిమిట్టలో ఉన్న సమస్యలు పరిష్కరించడంలో దడిచే నేతలు విఫలమవుతూ ఉన్నారా ఇలాంటి సందర్భంలో తమరు ఒంటిమిట్ట పైన శ్రద్ధ వహించి పంచాయతీ పరిమిత సమస్యలు పరిష్కరిస్తారని ఒంటిమిట్ట మండల తరపున తనకు విజ్ఞప్తి చేస్తున్నాను సార్ ఒంటిమిట్ట గ్రామం ఆవిర్భావం నుంచి డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది కొంత భాగం గతంలో ఏర్పాటు చేసిన నేడు వాటిని బూర్చేసి అందువల్ల వర్షపు నీరుగాని ఇళ్లల్లో ఇంచి వచ్చే నీరుగాని వీధుల్లో రావడంతో ప్రజలు ఇబ్బంది ఎదుర్కొంటున్నారు ఈ సమస్య తీరాలంటే అండర్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని తమకు ఒంటిమిట్ట గ్రామం తరపున నేను విజ్ఞప్తి చేస్తున్నాను హిందూ స్మశాన వారికి స్థలం కేటాయించడంలో ఆది నుంచి రెవెన్యూ శాఖ నిర్లక్ష్య వహిస్తూ ఉంది ఫలితంగా ఎవరైనా మరణిస్తే దహన కార్యక్రమాలకు స్థలం లేకపోవడంతో వారి వారి వ్యవసాయ కులాలలో కార్యక్రమాలు చేస్తుండడం జరుగుతుంది. దీంతో ఇబ్బందులు పడుతున్నారు శ్రద్ధ వహించే స్మశాన వాటికు స్థలాన్ని మంజూరు చేయించాలని కోరుతున్నాను ముఖ్యంగా ఏకశిర కోదండ రాముని దర్శనార్థం వేలాది మంది భక్తులు ప్రతినిత్యము ఇక్కడికి సుధూర ప్రాంతాల నుంచి వస్తూ ఉంటారు వారికోసం పక్కనే ఉన్న రైల్వే స్టేషన్లో ఎక్స్ప్రెస్ రైలు నిలుపుదల చేయించేలా తమరు కృషి చేయాలని కోరుతున్నాను అలాగే సమస్యలన్నీ పరిష్కరించే విధంగా మీరు శ్రద్ధ వహించి ఒంటిమిట్టను ఆదర్శప్రాంతంగా తయారు చేయడంలో తమరు కృషి చేయాలని జనసేన పార్టీ తరపున నేను తమకు విజ్ఞప్తి చేస్తూ ఉన్నాను అలాగే ఒంటిమిట్ట చెరువులో నీరును నిలువ ఉంచే విధంగా అప్పటి తెలుగుదేశం లో నారా చంద్రబాబునాయుడు సోమశిల బ్యాక్ పార్ట్ నుంచి ఒంటిమిట్ట చెరువుకు 33 కోట్ల రూపాయలు ఖర్చుతో కాలవను ఏర్పాటు చేయడం జరిగింది కానీ నేడు ఆ కాలువ ద్వారా సకాలంలో నీరు సరఫరా కాకపోవడంతో అన్నదాతలు అనేక ఇబ్బంది ఎదుర్కొంటున్నారు కేవలం వర్షాభావంతోనే ఆధారపడి ఉన్న అన్నదాతలకు ఈ చెరువు ఎంతో ఉపయోగపడుతుంది కాలువ ఏర్పాటు చేసిన సోమశిల లో నీరు ఉండే సమయంలో కాలువకు సరఫరా చేయడంలో అప్పటి వైఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించింది ఫలితంగా అన్నదాతలు పంటలు సాగు చేసుకోవడంలో అనేక ఇబ్బంది ఎదుర్కొంటున్నారు ఈ విషయంలో కూడా తమరు చర్యలు తీసుకొని నిత్యము ఒంటిమిట్ట చెరువుకు సాగునీరు అందే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ ఉన్నాను అదేవిధంగా ఆధ్యాత్మికంగా ఉట్టిపడే కోదండ రామాలయంలో కూడా ఉన్న సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకొని ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి ఆదర్శప్రాంతంగా తయారు చేయడంలో తమరు సహాయం చేయాలని జనసేన పార్టీ తరపున తమరికి విజ్ఞప్తి చేస్తున్నాను

# డెంగ్యూ పై అవగాహన కార్యక్రమం



సిద్ధవటం జూలై19(తరణం విలేఖరి) పి కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో జిల్లా పరిషత్ హై స్కూల్ నందు శుక్రవారం మహిళా వైద్య అధికారి రంగ లక్ష్మి ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల సహకారంతో పాఠశాల యందు డెంగ్యూ పై అవగాహన కార్యక్రమం మరియు స్టాప్ డయేరియా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా వైద్యాధికారి మాట్లాడుతూ డయేరియా నుంచి పూర్తిగా రక్షింపబడాలంటే వ్యక్తిగత పరిశుభ్రత మరియు పరిసరాల ప్రాంతం పరిశుభ్రత పాటించాలని డెంగ్యూ లక్షణాలు పడకుండా ఉండాలంటే దోమల నివారణ చర్యలు చేపట్టాలని దోమ పుట్టకుండా, పుట్టిన దోమ కుట్టకుండా ఉండాలని వేపాకు పొగ లాంటి చిట్కాలు పాటించి దోమ కాటు నుంచి మనం కాపాడుకోవాలని వివరించారు ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ ఇండ్ల సుబ్బరాయుడు మాట్లాడుతూ వర్షాకాలంలో దోమలు అభివృద్ధి చెందుతాయి కాబట్టి దోమలు అభివృద్ధి చందే ప్రదేశాలను ఎప్పటికప్పుడు మనం శుభ్రం చేసుకోవాలని డ్రై డే ఫ్రైడే పాటించాలని ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరు నిలువ లేకుండా ప్రతి ఒక్కరూ పాటించాలని వాడి పారేసిన కొబ్బరి బొండం, పాత టైర్లుప్లాస్టిక్ గ్లాసులు లేకుండా చూడాలని దానివల్ల లార్వా ఉత్పత్తి చెంది దోమలు విస్తరించే అవకాశముంది అని అన్నారు ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ రామ్మోహన్, ఆరోగ్య కార్యకర్తలు, ఉపాధ్యాయులు ఆశా వర్కర్లు పాల్గొన్నారు

# ఎస్సీ బాలుర వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ



సిద్ధవటం జూలై 19(తరణం విలేఖరి) మండల కేంద్రమైన సిద్దవటం ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహాన్ని శుక్రవారం జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల ప్రకారం ఎంపీడీవో ఉమామహేశ్వరరావు తాసిల్దార్ మురాద్వావలీ మండల విద్యాశాఖ అధికారిని -2 అరుణ ఆకస్మిక తనిఖీ చేసి పలు రికార్డులు పరిశీలించారు విద్యార్థులకు అందిస్తున్న పౌష్టిక ఆహారంపై సిబ్బందినిఅడిగి వివరాలు తెలుసుకున్నారు అనంతరం వంటగది ప్రాంతాల్లో దోమలు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అధికారులు సూచించారు స్టోర్ గదిలో ఉన్న విద్యార్థులకు అందిస్తున్న రేషన్ తనిఖీ చేశారు హాస్టల్ పరిసర ప్రాంతాల్లో నీరు నిలువ ఉన్నచోట బ్లీచింగ్ పిచికారి చేయాలని అధికారులు ఆదేశించారు టాయిలెట్ గదులు శుభ్రంగా పెట్టుకోవాలని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు విద్యార్థులకు ప్రతిరోజు సాయంత్రం అందిస్తున్న రాగి జావా నాణ్యత లోపం లేకుండా అందించాలని సూచించారు విద్యార్థులకు ఏదైనా సమస్య వస్తే వెంటనే వైద్య సిబ్బందికి తెలియపరచాలని సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు మండల తాసిల్దార్ మురాద్వావలీ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, రెవెన్యూ డివిజన్ అధికారి ఆదేశాలతో ఎస్సీ బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేసామని వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని పరిసర ప్రాంతాలు శుభ్రంగా పెట్టుకోవాలని ఆదేశించామని సీజన్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని తెలియజేశామని అన్నారు హాస్టల్ వార్డెన్ శివ శంకరయ్య మౌలిక వసతులపై శ్రద్ధ చూపిస్తూ అన్ని వసతులు విద్యార్థుల పట్ల అంకితభావంతో పని చేస్తున్నారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీవో నరసింహులు సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ డేవిడ్ తదితరులు పాల్గొన్నారు

# హెల్మెట్ ధరించండి ప్రమాదాలను నివారించండి






కడప, జూలై 19 (తరణం ప్రతినిధి ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి వారి సూచనల మేరకు కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి– జి. శ్రీదేవి ఆదేశానుసారంగా కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇన్చార్జి సెక్రెటరీ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి – కె ప్రత్యూష కుమారి సూచనల మేరకు "ద్విచక్ర వాహనాలు మరియు పిలియన్ డ్రైవర్ల వినియోగదారులు రక్షిత తలపాగా (హెల్మెట్) ఉపయోగించడంపై హైకోర్టు డబ్ల్యూపి. పిల్ నంబర్:116/2024లో ఆదేశాలు జారీ మొదలగు అంశాల అవగాహన కొరకు రోడ్ షో/ర్యాలీ చెన్నూరు పోలీస్ స్టేషన్ నుండి ఓల్డ్ బస్టాండు మరియు కొత్త రోడ్డు వరకు జరిపారు. ఈ ర్యాలీలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శాంత, అసిస్టెంట్ లీగల్ ఎయిర్ డిఫెన్స్ కౌన్సిల్ మనోహర్, చెన్నూరు పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నారాయణ యాదవ్, పోలీస్ సిబ్బంది, పారా లీగల్ వాలంటరీ దశరథ రామిరెడ్డి, హెడ్ మాస్టర్ జెడ్పీ హైస్కూల్ చెన్నూర్, విద్యార్థిని విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించండి సురక్షితంగా గమ్యాన్ని చేరండి

కడప, జూలై 19 (తరణం ప్రతినిధి )కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి– జి. శ్రీదేవి ఆదేశానుసారంగా కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇన్చార్జి సెక్రెటరీ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి – కె ప్రత్యూష కుమారి సూచనల మేరకు "ద్విచక్ర వాహనాలు మరియు పిలియన్ డ్రైవర్ల వినియోగదారులు రక్షిత తలపాగా (హెల్మెట్) ఉపయోగించడంపై హైకోర్టు డబ్ల్యూపి. పిల్ నంబర్:116/2024లో ఆదేశాలు జారీ మొదలగు అంశాల అవగాహన కొరకు కడప ఆర్టీసీ బస్టాండ్ నందు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. హెల్మెట్ ధరించండి – సురక్షితంగా గమ్యాన్ని చేరండి, హెల్మెట్ ధరించండి ప్రమాదాలను నివారించండి, హెల్మెట్ ను నిర్లక్ష్యం చేయకండి మీకోసం మరియు మీకోసం నిరీక్షిస్తున్న వారికోసం, ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, వాహనదారుడు తమ ప్రాణాలనే కాకుండా కుటుంబ సంక్షేమాన్ని గుర్తించుకోవాలి, వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలను పాటించాలి , రూల్ 167 ప్రకారం రోడ్డు భద్రతకు సంబంధించి ఎలక్ట్రానిక్ పరికరాలైన స్పీడ్ కెమెరా, క్లోజ్డ్ సర్క్యూట్, టెలివిజన్ కెమెరా, స్పీడ్ గన్, బాడీ వేరిబుల్ కెమెరా, తదితర టెక్నాలజీ పరికరాలను రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు భద్రతకు వాడుతున్నట్లు తెలిపారు, హెల్మెట్ వాడకపోవడం చట్టరీత్యా నేరము, మనల్ని మన కుటుంబాన్ని రక్షించుకోవాలి అంటే తప్పనిసరిగా




ప్రతి ఒక్కరూ హెల్మెట్ వాడాలి, మనము హెల్మెట్ వాడి నలుగురికి ఆదర్శంగా ఉండాలి, ఐ ఎస్ ఐ మార్క్ గల నాణ్యమైన హెల్మెట్లను వాడాలి, హెల్మెట్ ధరించడం పై అవగాహన పెంచుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సూపర్వైజర్లు, ఏపీఎస్ఆర్టీసీ సిబ్బంది, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారా లీగల్ వాలంటరీ దశరథ రామిరెడ్డి మరియు ప్రజలు పాల్గొన్నారు.

# స్త్రీ నిధి రుణాలు పై సమీక్ష



కడప, జులై 19 (తరణం బ్యూరో) గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యాలయం నందు ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ ఆనంద్ నాయక్ వారు స్త్రీ నిధి రుణాల ప్రగతి, రికవరీ మరియు జీవనోపాదుల ఏర్పాటు పైన జిల్లాలోని ఏడు క్లస్టర్ల స్త్రీనిధి మేనేజర్లతో రివ్యూ సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది.ఈ రివ్యూ సమావేశం నందు ప్రాజెక్ట్ డైరెక్టర్ వారు మండలం వారి స్త్రీ నిధి ఋణాల మంజూరుమండలం వారి స్త్రీ నిధి ఋణల – రికవరీస్త్రీ నిధి రుణాల సద్వినియోగం చేసుకోవడం మరియు జీవనోపాదులు ఏర్పాటు చేసుకోవడం స్త్రీ నిధి రుణాల చెల్లింపులు నగదు రహిత లావాదేవీల ( ఆటో డెబిట్ మరియు పేటీమ్)స్త్రీ నిధి రుణాలు దుర్వినియోగం జరిగినట్లయితే కఠినమైన చర్యలు ఉంటాయని తెలియజేసి ఉన్నారు.ఈ కార్యక్రమంలో స్త్రీ నిధి ఎజీమ్, రమణారెడ్డి గారు మరియు జిల్లాలోని స్త్రీ నిధి మేనేజర్లు పాల్గొనడం జరిగినది.

# ఆర్టీసీ ఔట్సోర్సింగ్ సమస్యలను పరిష్కరించాలని మంత్రికి వినతిపత్రం



లక్కిరెడ్డిపల్లి , జులై 19 తరణం విలేఖరిఆర్టీసీలో పనిచేస్తున్న ఔట్సోర్సింగు ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి కలిసి వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా ఎ.పి.యస్.ఆర్.టి.సి. అవుట్సోర్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గజపతి,రాష్ట్ర సహాయక కార్యదర్శి గంగాంజనేయులు మాట్లాడుతూ, ఆర్టీసీ కాంట్రాక్టు 7300 మంది కార్మికులు కాంట్రాక్ట్ వ్యవస్థ థర్డ్ పార్టీ విధానంలో పని చేస్తున్నాం, థర్డ్ పార్టీ విధానం వల్ల చాలా నష్టపోతున్నాం. ఆర్టీసీలో థర్డ్పార్టీ విధానాన్ని రద్దు చేసి, నేరుగా సంస్థ నుంచి జీతం వచ్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన అప్కాస్లో ఆర్టీసీని కలపాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు.ఈ సమస్యలను గురించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తారని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు సాంబశివ, జిల్లా ఉపాధ్యక్షులు సోమశేఖర్ రెడ్డి, జిల్లా సెక్రెటరీ గౌరీ శంకరు,వర్కింగ్ సెక్రటరీ శ్రీనివాసులు జిల్లా కమిటీ సభ్యులు కుమార్, సైదు,దిలీప్ ఆచారి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రతిపాఠశాలలలో ప్రతిశుక్రవారం డ్రైడే నిర్వహించాలి

### -కడపమండల విద్యాశాఖ అధికారులు.





కడప, చిన్న చౌక్, జులై–19–(తరణం విలేఖరి)–ప్రతిశుక్రవారం ప్రతిపాఠశాలలో ప్రధానోపాధ్యాయులు తప్పనిసరిగా డ్రై డే నిర్వహించాలని కడపమండల విద్యాశాఖ అధికారులు గంగిరెడ్డి, ఇర్షాద్ అహ్మద్ లు సూచించారు. శుక్రవారం కడపనగరంలోని నగరపాలక ఉన్నత పాఠశాల నాగరాజుపేట, నగరపాలక ప్రాథమిక పాఠశాల నాగరాజుపేట పాఠశాలలో డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా విద్యార్థులకు సీజనల్ లో వచ్చేవ్యాధులు వాటినుండి ఎలా కాపాడుకోవాలి, ఎలా జాగ్రత్తగా ఉండాలి అన్నవిషయంపై విద్యార్థులకు వారు అవగాహన కల్పించడం జరిగింది. తర్వాత విద్యార్థులకు భోజనానికిముందు, భోజనంతర్వాత చేతులు శుభ్రం చేసుకునే విధానాన్ని, శుభ్రం ఎందుకు చేసుకోవాలనే దానిపైన వివరించడం జరిగింది. పాఠశాల పరిసరాలలో నీరు నిలువ ఉండకుండా జాగ్రత్తగా వహించాలని, అలాగే ఎక్కడైనా పొరపాటున నీళ్లు నిలువవున్నట్లయితే వాటిని పైన బ్లీచింగ్ అటువంటివి చల్లి పరిసరాలను శుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతిఒక్కరు కృషిచేయాలని ఆదేశించారు.ప్రదానోపాధ్యాయులు ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసుకొని ప్రతి ఉపాధ్యాయుడు సీజనల్ వ్యాధుల గురించి విద్యార్థుల వివరించడంతోపాటు వ్యక్తిగత పాఠశాల పరిశుభ్రత వంటి వాటిపై అవగాహన కల్పిస్తూఉండాలని, వాటిద్వారా అనారోగ్యాల బారిన పడకుండా విద్యార్థులు ఆరోగ్యంగా ఉండడంతో పాటు పాఠశాలకు సక్రమంగా వచ్చి విద్యాభివృద్ధి చెందుతారని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కవిత, సుధారాణి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నిరంజన్ ప్రభు, కడపమండల వనరులకేంద్ర సిబ్బంది జమీలునిషా, సుభాషిని తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన భూమి ఆక్రమణకు యత్నం

### అడ్డుకున్న హరిజనులు



రాజంపేట.జూలై.19 (తరణం ప్రతినిధి) రాజంపేట మండల పరిధిలోని ములక్కాయలపల్లె హరిజనవాడకు చెందిన సర్వే నెంబర్ 1713 లోని 20 సెంట్లు స్మశాన భూమిని అదే గ్రామానికి చెందిన అగ్రవర్ణాల వారు ఆక్రమించాలని గురువారం ముళ్లకంచ ఏర్పాటు చేయగా శుక్రవారం హరిజనులు మూకుమ్మడిగా స్మశానం వద్దకు చేరుకొని ముల్లకంచెను తొలగించారు. ఇంతలో ఆక్రమితదారులు అక్కడికి చేరుకోవడంతో ఇరువర్గాల మధ్య వివాదం చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న రూరల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఇరువురికి సర్దిచెప్పి సమస్యను రెవెన్యూ కార్యాలయంలో తేల్చుకోవాలని చెప్పడంతో వివాదం సద్దుమణిగింది. ఈ సందర్భంగా హరిజనవాడ ప్రజలు మాట్లాడుతూ రెవిన్యూ వారు గత ఏడాది తమకు సర్వే నెంబర్ 1713 లో స్మశానం కొఱకు 0.20 సెంట్లు కేటాయించి ధ్రువీకరణ పత్రాలు కూడా అందజేశారని తెలిపారు. కానీ రాజకీయ కక్ష సాధింపులతో అగ్రవర్ణాల వారు తమ స్మశాన స్థలం కబ్జా చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు. అనంతరం స్మశాన వాటిక వద్ద తమకు న్యాయం చేయాలని నిరసన తెలిపారు.

# ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం లో స్కానింగ్ మిషన్

### -డాక్టర్ సుచరిత

### -వైద్యాధి కారి డాక్టర్ శ్రీకాంత్

జమ్మలమడుగు జూలై 19 ( తరణం విలేకరి)ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం లో స్కానింగ్ మిషన్ ను డాక్టర్ సుచరిత వైద్యాధి కారి డాక్టర్ శ్రీకాంత్ ప్రారంభించారు. శుక్రవారం నాడు 10మంది గర్భిణీ స్త్రీలకు డాక్టర్ సుచరిత స్కానింగ్ చేసి వారి ఆరోగ్యస్థి తి ని పరీక్షించారు. గ ర్భ స్త శిశువు పొజిషన్ ఎలా ఉంది బిడ్డ ఆరోగ్యస్థితి గతులు పరీక్ష చేసి వారికీ రిపోర్ట్స్ ఇవ్వడం జరిగింది. డాక్టర్ సుచరిత మాట్లాడు తూ ప్రతి పేద గర్భిణీ స్త్రీకి ఈ స్కానింగ్ పరికరం ఎంతో సహా య కారి గా ఉంటుందని తెలిపారు. ముద్దనూరు పరిసరాల గర్భిణీ స్త్రీలు ఈ సదవ కాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాకర్ శ్రీకాంత్, డాకర్ సుచరిత తెలియ జేశారు. ఈ




కార్యక్రమం లో హెల్త్ సూపర్ వైజర్ శోభా కుమారి, స్టాఫ్ నర్స్ రమాదేవి,ఆశా కార్యకర్తలు చంద్రా భాయ్, భారతి, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VIL - LAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.